teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 51 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 26 జూలై 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## మాల్దీవుల అధ్యక్షుడుతో ప్రధాని మోడీ కీలక ఒప్పందాలు

### రూ.4,850 కోట్లకు పెంచిన లైన్ ఆఫ్ క్రెడిట్



న్యూ ఢిల్లీ, జులై 25 (తీన్మార్ న్యూస్): రెండు రోజుల పర్యటన నిమిత్తం భారత ప్రధాని నరేంద్ర మోడీ మాల్దీవులకు వెళ్లిన సంగతి తెలిసిందే. మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జుతో కీలక భేటీలో పాల్గొన్న ప్రధాని మోడీ ఆ దేశంతో కొన్ని కీలక ఒప్పందాలు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో 'లైన్ ఆఫ్ క్రెడిట్' అనగా ఆ దేశానికి ఇచ్చే రుణాన్ని రూ.4,850 కోట్లకు పెంచారు. అలాగే భారత్ నుంచి మాల్దీవులకు 72 సైనిక వాహనాలను అందించారు. అద్దు నగరంలో భారీ రోడ్లు, డ్రైనేజి ప్రాజెక్టులను ప్రధాని మోడీ, ముయిజ్జుతో కలిసి ప్రారంభించారు. ఇక ఇండియా-మాల్దీవుల మధ్య ఫ్రీ ట్రేడింగ్ అగ్రిమెంట్ పై చర్చలు జరుగుతున్నాయి.



# తెలంగాణకు నాలుగు రోజుల పాటు వర్షాలు

### వాయుగుండం ప్రభావంతో రాష్ట్రానికి భారీ వర్ష సూచన
### హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి



హైదరాబాద్, జూలై 25 (తీన్మార్ న్యూస్): వాయువ్య బంగాళాఖాతం, బెంగాల్ తీర ప్రాంతంలో ఏర్పడిన వాయుగుండం పశ్చియ వాయువ్య దిశగా కదిలి ఉదయం బెంగాల్-బంగ్లా తీరాలను దాటిందని వాతావరణశాఖ తెలిపింది. సాగర్ ద్వీపానికి 80 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. రాబోయే 24గంటల్లో ఉత్తర ఒడిశా, జారండ్ మీదుగా వాయువ్య, పశ్చిమ దిశగా కదిలే అవకాశం ఉందని తెలిపింది. ఉత్తరప్రదేశ్, ఉత్తర

మిగతా 2 లో

# బీసీ రిజర్వేషన్లపై ఉత్కంఠ

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా బీసీ వర్గాల కోసం పెంచిన రిజర్వేషన్లను అమలు చేయాలని ఆలోచిస్తోంది. ఈ దిశగా పంచాయతీరాజ్ చట్టం, 2018కి సవరణలు చేయాలని నిర్ణయించి, తగిన ఆర్డినెన్సు ముసాయిదాను సిద్ధం చేసింది.

- అటార్నీ జనరల్ అభిప్రాయంపై ఆధారపడిన బిల్లు భవితవ్యం
- రాజకీయ వేడిని పెంచుతున్న ఆర్డినెన్స్ తిరస్కరణ భయం
- బీజేపీపై కాంగ్రెస్ విమర్శల అస్త్రం
- 50% రిజర్వేషన్ల పరిమితిపై సుప్రీం కోర్టు ఆదేశాలే కీలకం



## హెచ్సీఏ అవకతవకల కేసులో మరో కీలక పరిణామం

హెచ్సీఏ పర్యవేక్షణకు రిటైర్డ్ జస్టిస్ను నియామించిన హైకోర్టు
ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ

.. వివరాలు 2లో

## ఇంజినీరింగ్, వృత్తి విద్యా ఫీజుల నిర్ధారణకు కమిటీ

ఫీజుల నిర్ధారణకు నూతన మార్గదర్శకాలు
ఉన్నత విద్యా మండలి చైర్మన్ అధ్యక్షతన కమిటీ
వివిధ శాఖల ఉన్నతాధికారులు సభ్యులుగా నియామకం
ఇతర రాష్ట్రాల విధానాలపై అధ్యయనం, నివేదిక సమర్పణ


.. వివరాలు 2లో

## బాలికపై లైంగిక దాడి కేసులో దోషికి 20 ఏళ్ల జైలు శిక్ష

ఖమ్మం పోక్సో కోర్టు కీలక తీర్పు
బాధిత కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం
జీవితాంతం జైలులో ఉంచాలి : తల్లిదండ్రుల డిమాండ్



.. వివరాలు 2లో



## యాదాద్రికి వచ్చే భక్తులకు అధికారులు కీలక సూచన

సత్యనారాయణ స్వామి వ్రతం టికెట్ ధరలు పెంపు
ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ

యాదాద్రి భువనగిరి, జులై 25 (తీన్మార్ న్యూస్): తెలంగాణలోని అత్యంత ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాల్లో యాదిగిరిగుట్ట ఒకటి. ఈ ఆలయానికి రోజూ వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. తెలంగాణ స్వరాష్ట్రంగా ఏర్పడిన తర్వాత భక్తుల తాకిడి భారీ స్థాయిలో పెరిగింది. తాజాగా

మిగతా 2 లో

## జువనైల్ హోం నుంచి ఐదుగురు బాలలు మిస్

ఘటన పట్ల మంత్రి సీతక్క సీరియస్
విధుల పట్ల నిర్లక్షం వహించిన సిబ్బందిపై చర్యలకు ఆదేశాలు
ఇద్దరు సుపర్వైజర్లపై వేటు
సుపరిండెంట్ కు మెమో జారీ
అదనపు సిబ్బంది నియామకానికి మంత్రి సీతక్క సూచన



.. వివరాలు 2లో



## కేసీఆర్ కావాలో, కాంగ్రెస్ కావాలో ఆలోచించుకోవాలి

ముఖ్యమంత్రిలో ఒక అపరిచితుడు ఉన్నాడు
ఒకరు రాము, మరొకరు రెమో..
ఇద్దరి మాటలకు పొంతన ఉండదు
వ్యంగ్యాస్త్రాలను సంధించిన కేటీఆర్
దళిత వ్యతిరేక సర్కార్ ని గద్దెదించే వరకు పోరాడతాం
మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

02

## లాసెట్, పిజి ఈసెట్ ప్రవేశాలకు షెడ్యూల్ విడుదల

.. వివరాలు 2లో



## రాష్ట్ర మంత్రివర్గ సమావేశం వాయిదా

### ఈ నెల 28న జరగనున్న కేబినెట్ మీటింగ్

హైదరాబాద్, జూలై 25 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం వాయిదా పడింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 25వ తేదీన జరగాల్సిన కేబినెట్ భేటీ ఐదుగురు మంత్రులు ఢిల్లీలో ఉండటంతో తాత్కాలికంగా నిలిపివేశారు. తాజా నిర్ణయం ప్రకారం, మంత్రివర్గ సమావేశాన్ని

మిగతా 2 లో

# బీసీలకు అన్యాయం జరుగుతోంది

బీసీని ముఖ్యమంత్రి చేసిన చరిత్ర కాంగ్రెస్కు ఉందా?

కాంగ్రెస్ లక్ష్యం రాజకీయ లబ్ధి కోసమే..?
బీసీల రిజర్వేషన్లతో మోసం
జీహెచ్ఎంసీ ఎన్నికల నేపథ్యంలో బీసీల పేరుతో కుట్ర
బీసీల రిజర్వేషన్లను ఈబీసీలు, ముస్లింలు వాడుకుంటారు
హెచ్చరించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
ముస్లింలకు 10% రిజర్వేషన్లు అన్యాయం
రిజర్వేషన్లపై కిషన్ రెడ్డి తీవ్ర ఆరోపణలు

02





## ఉమ్మడి జిల్లాలకు పదిమంది ప్రత్యేక ఆఫీసర్లు


ప్రత్యేక ఆఫీసర్లుగా ఐఏఎస్ ల నియామకం
ఎప్పటికప్పుడు సీఎంకు నివేదిక ఇవ్వనున్నట్లు సమాచారం

# బీసీ రిజర్వేషన్లపై ఉత్కంఠ

తెలంగాణ బ్యూరో, జూలై 25 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా బీసీ వర్గాల కోసం పెంచిన రిజర్వేషన్లను అమలు చేయాలని ఆలోచిస్తోంది. ఈ దిశగా పంచాయతీరాజ్ చట్టం, 2018కి సవరణలు చేయాలని నిర్ణయించి, తగిన ఆర్డినెన్సు ముసాయిదాను సిద్ధం చేసింది. జులై 11న జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ విషయంపై నిర్ణయం తీసుకుని, ఆర్డినెన్సును గవర్నర్ ఆమోదానికి జులై 15న పంపించారు. అయితే గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆ ఫైల్‌ను సమగ్రంగా పరిశీలించి, తనంతట తానే నిర్ణయం తీసుకోకుండా ఢిల్లీలోని అటార్నీ జనరల్‌కు న్యాయసలహా కోసం పంపించినట్లు సమాచారం.

**న్యాయసలహాపై ఉత్కంఠ!**

కులగణన ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే ప్రతిపాదనకు రాష్ట్రం పూర్తిగా అంకితమైంది. ఈ మేరకు ఇప్పటికే అసెంబ్లీలో రెండు బిల్లులను ఆమోదించి, అవి రాజ్యాంగ 9వ షెడ్యూల్‌లో చేర్చాలని కేంద్రాన్ని కోరింది. ఆ బిల్లులు ప్రస్తుతం రాష్ట్రపతి ఆమోదానికి ఎదురుచూస్తున్నాయి. ఇంకా ఆమోదం రాకపోవడం, తిరస్కరణ కూడాకపోవడంతో ప్రభుత్వం ఆర్డినెన్సు ద్వారా ముందడుగు వేసింది. ఇప్పటికే రెండు బిల్లులు పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో, ఆర్డినెన్సుకు గవర్నర్ ఆమోదమిస్తారా? లేదా? అనే సందేహం కొనసాగుతోంది. ప్రత్యేకించి అటార్నీ జనరల్ ఏ విధమైన న్యాయ సలహా ఇస్తారన్నదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, అది రాష్ట్రానికి బలమైన అధికారాన్ని ఇస్తుంది. కానీ, సుప్రీం కోర్టు గతంలో చెప్పినట్లు మొత్తం రిజర్వేషన్లు 50 శాతాన్ని మించకూడదన్న నిబంధనను గవర్నర్ పరిగణనలోకి తీసుకుంటారేమో అన్న అనుమానాలు ఉన్నాయి. ఈ



నేపథ్యంలో అటార్నీ జనరల్ ప్రతికూల సలహా ఇస్తే, ఆ ఆధారంగా గవర్నర్ ఆర్డినెన్సును తిరస్కరిస్తే, బీజేపీపై విమర్శలు రావొచ్చని రాజకీయ వర్గాల్లో విశ్లేషణ సాగుతోంది. ముఖ్యంగా బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం ఇష్టం లేకే బీజేపీ అడ్డుపడుతోందని కాంగ్రెస్ వర్గాలు ఆరోపించే అవకాశముంది. స్థానిక సంస్థల ఎన్నికల ప్రధాన అంశంగా ఇది మారే పరిస్థితి కనిపిస్తోంది.

## బాలికపై లైంగిక దాడి కేసులో దోషికి 20 ఏళ్ల జైలు శిక్ష



తెలంగాణ బ్యూరో, జూలై 25 (తీన్మార్ న్యూస్): దేశంలో ఎన్ని కఠిన చట్టాలు వచ్చినా మహిళలపై అఘాయిత్యాలు ఆగడం లేదు. నిత్యం ఏదో ఓ చోట మహిళలు, ఆడపిల్లలపై అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి. నిర్భయ, పోక్సో వంటి చట్టాలను సైతం కామాంధులు లెక్క చేయడం లేదు. అత్యాచారం చేస్తే ఉరిశిక్ష పడుతుందనే భయం ఉంటేనే ఇవి ఆగేలా కనిపిస్తున్నాయి. రెండేళ్ల క్రితం ఖమ్మం జిల్లాలో అలాంటి ఘటనే జరిగింది. అభం శుభం తెలియని చిన్నారిపై కామాంధుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. పోలీసులు అరెస్ట్ చేసి నిందితుకి కఠిన శిక్ష పడేలా చేశారు. వాదనల తర్వాత న్యాయస్థానం అతడికి 20ఏళ్ల జైలు శిక్ష విధించింది. కోర్టు తీర్పుపై బాధిత కుటుంబం హర్షం వ్యక్తం చేసింది. అతడికి 20 ఏళ్లు కాదు జీవితాంతం జైల్లోనే ఉంచాలని డిమాండ్ చేస్తున్నారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం ధర్మాతండాలో నాలుగేళ్ళ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి 20 ఏండ్ల జైలుశిక్ష, 2 లక్షల జరిమానా విధిస్తూ ఖమ్మం జిల్లా పోక్సో కోర్టు న్యాయమూర్తి ఉమాదేవి తీర్పు ఇచ్చారు. ధర్మా తండాకు చెందిన బానోతు రాములు అనే వ్యక్తి 2023 ఆగస్టులో ఇంటి బయట ఆడుకుంటున్న నాలుగేండ్ల బాలికకు మాయమాటలు చెప్పి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదుతో కూసుమంచి పోలీసులు నిందితుడు రాములుపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపారు. అనంతరం ఎంక్వైరీ రిపోర్ట్‌ను కోర్టులో దాఖలు చేశారు. వాదోపవాదాల అనంతరం నిందితుడు రాములుకు 20ఏళ్ల జైలుశిక్ష, జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. బాధిత కుటుంబానికి 5 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని ఆదేశించారు. నిందితుడికి శిక్షపడేలా వ్యవహరించిన పోలీసులను ఖమ్మం సీపీ సునీల్ దత్ అభినందించారు.

## యాదాద్రికి వచ్చే భక్తులకు అధికారులు కీలక సూచన

మొదటి పేజీ తరువాయి

యాదాద్రికి వచ్చే భక్తులకు ఆలయ అధికారులు కీలక సూచనలు చేశారు. ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతం టికెట్ ధరలు పెంచారు. ఇప్పటి వరకు రూ.800 ఉన్న సత్యనారాయణ స్వామి వ్రతం టికెట్ ధరను రూ.1000కి పెంచారు. ఈ మేరకు శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలా ఉంటే యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహా స్వామి దేవస్థానం భక్తుల భక్తిశ్రద్ధలకు మరోసారి సాక్ష్యం చెప్పింది. ఆలయ హుండీ లెక్కింపులో భారీగా ఆదాయం సమకూరింది. ఆలయ ఈఓ వెంకట్రావు వెల్లడించిన వివరాల ప్రకారం, ఈసారి 41 రోజుల హుండీ లెక్కింపులో రూ.2 కోట్ల 45 లక్షల 48 వేల 023 రూపాయల నగదు లభించిందని తెలిపారు. కేవలం నగదు మాత్రమే కాదు, 38 గ్రాముల బంగారం, 2 కిలోల 800 గ్రాముల వెండిని కూడా భక్తులు సమర్పించినట్లు చెప్పారు.

## రాష్ట్ర మంత్రివర్గ సమావేశం వాయిదా



మొదటి పేజీ తరువాయి

ఈ నెల 28వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ ఐదుగురిలో ముగ్గురు మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి ఢిల్లీలో జరుగుతున్న ఏఐసీసీ ఓబీసీ సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లినట్లు సమాచారం. ఈ సమావేశానికి సంబంధించి వారు కాంగ్రెస్ హైకమాండ్ సూచన మేరకు ఢిల్లీకి వెళ్లారు. ఇతర ఇద్దరు కీలక మంత్రులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్నారు. పార్టీలో కీలక చర్చలు, సమావేశాల నిమిత్తం వారు అక్కడే మకాం వేసినట్లు తెలుస్తోంది. కాబట్టి, మంత్రివర్గ సమావేశం పూర్తిస్థాయి హాజరుతో నిర్వహించాలనే ఉద్దేశంతో, సీఎం రేవంత్ రెడ్డి 28వ తేదీకి మళ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చ జరిగే అవకాశముంది. ముఖ్యంగా రైతుల సమస్యలు, వానాకాలం సాగు, విద్యుత్ సరఫరా, కొత్త పాలసీలు, భూ సర్వేలు, ఋణమాఫీ తదితర అంశాలపై నిర్ణయాలు తీసుకోనున్నారు.

## జువనైల్ హోం నుంచి ఐదుగురు బాలలు మిస్



హైదరాబాద్, జులై 25 (తీన్మార్ న్యూస్): సైదాబాద్ జువనైల్ హోం నుంచి ఐదుగురు బాలలు తప్పించుకుపోయిన ఘటన పట్ల మంత్రి సీతక్క సీరియస్ అయ్యారు. ఈ ఘటనలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సీతక్క ఆదేశాలు జారీచేశారు. ఈ క్రమంలో ఇద్దరు సుపర్వైజర్లపై వేటు పడింది. సుపరిండెంట్ కు మెమో జారీ చేశారు. జువనైల్ హోం బాలలు తప్పించుకుపోకుండా అదనపు సిబ్బందిని నియమించాలని మంత్రి సీతక్క ఈ సందర్భంగా ఆదేశాలిచ్చారు. ఇలా ఉండగా, మంగళవారం రాత్రి జువనైల్ హోం నుంచి ఐదుగురు బాలలు తప్పించుకుపోయారు. ఈ ఘటన పై సచివాలయంలో మంత్రికి జువనైల్ వెల్ఫేర్ శాఖ అధికారులు నివేదిక సమర్పించారు. జువనైల్ వెల్ఫేర్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ చార్వాక్, అసిస్టెంట్ చీఫ్ ప్రోబేషన్ సుపర్వైజర్ నవీన్ ఘటన వివరాలను మంత్రికి వివరించారు. తప్పించుకుపోయిన ఐదుగురు బాలల్లో ముగ్గురు ఆచూకి లభించిందని.. మిగిలిన ఇద్దరు బాలల ఆచూకి కనుక్కునేందుకు పోలీసుల సహాయం తీసుకుంటున్నామని మంత్రికి అధికారులు వెల్లడించారు.

## కేసీఆర్ కావాలో, కాంగ్రెస్ కావాలో ఆలోచించుకోవాలి



కామారెడ్డి, జూలై 25 (తీన్మార్ న్యూస్): దళిత వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాడతామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శుక్రవారం ఆయన ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని లింగంపేట మండల కేంద్రంలో ఆత్మగౌరవ గర్జన సభలో మాట్లాడుతూ హైదరాబాద్ నడి బొడ్డున ప్రపంచంలోనే అత్యధిక ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టింది కేసీఆరే. 26 శాతం ఉన్న దళిత గిరిజనులకు అన్ని రకాలుగా అండగా ఉంటామని మాటిచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పింది' అని కేటీఆర్ దుయ్యబట్టారు. కేసీఆర్ కావాలో, కాంగ్రెస్ కావాలో ప్రజలు ఆలోచించుకోవాలి. మీ నిర్ణయానికి మేము కట్టుబడి ఉంటాము.. రైతు రుణమాఫీ, 50వేల కోట్లు చెల్లించాల్సి ఉంటే 12వేల కోట్లు మాత్రమే చెల్లించారు. ఢిల్లీకి మూటలు.. తెలంగాణ ప్రజలకు మాటలు. ముఖ్యమంత్రిలో ఒక అపరిచితుడు ఉన్నాడు. ఒకరు రాము, మరొకరు రెమో.. ఇద్దరి మాటలకు పొంతన ఉండదు" అంటూ కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఏడాదికి 60 వేల ఉద్యోగాలు ఏమయ్యాయి.. కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులకు రిబ్బన్‌లు కట్ చేయడం తప్ప కాంగ్రెస్ ఏమీ చేయడం లేదు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బట్టలు విప్పండి. మిస్ వరల్డ్‌లో లక్ష రూపాయల చొప్పున సుందరంగులకు ప్లేట్ భోజనాలు పెట్టవు. మరి దళిత బిడ్డలు చదివే వసతి గృహాల్లో ఫుడ్ పాయిజన్ అయి చనిపోతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుంది అంటూ కేటీఆర్ ప్రశ్నించారు.

## బీసీలకు అన్యాయం జరుగుతోంది




హైదరాబాద్, జూలై 25 (తీన్మార్ న్యూస్): తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించిన 42శాతం రిజర్వేషన్లతో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. రిజర్వేషన్లతో బీసీల అభ్యున్నతికి పాటుపడుతున్నామని చెప్పడమే కానీ కాంగ్రెస్ అసలు లక్ష్యం కాదని హెచ్చరించారు. రిజర్వేషన్ల పేరుతో బీసీలకు అన్యాయం జరుగుతుందని, బీసీల రిజర్వేషన్లను ఈబీసీ వాళ్లు కూడా వినియోగించుకుంటారని, త్వదారా ఈబీసీ రిజర్వేషన్లకింద ముస్లింలు కూడా రిజర్వేషన్లు పొందుతారని కిషన్ రెడ్డి అన్నారు. "బీసీని ముఖ్యమంత్రి చేసిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉందా?. బీసీని ప్రధానిని చేసిన ఘనత భాజపాది. రాజకీయ లబ్ధి కోసమే రిజర్వేషన్ అంశాన్ని ఎత్తుకున్నారు. ప్రజలు తిరస్కరిస్తున్నా కాంగ్రెస్‌కు బుద్ధి రాలేదు. అధికారంలో ఉన్న 3 రాష్ట్రాల్లో ఆ పార్టీ ఓడిపోతుంది. మోదీ కులాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే బీసీ జాబితాలో చేర్చింది. పెంచిన బీసీ రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు జరగాలని కోరుకుంటున్నాం" అని కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్.. ఇప్పటి వరకు 32శాతం మాత్రమే ప్రకటించారు. ఇది ముమ్మాటికీ బీసీలను మోసం చేయడమే. జీహెచ్ఎంసీ ఎన్నికల నేపథ్యంలో బీసీల పేరుతో రిజర్వేషన్లు పెంచి.. బీసీ యేతరులకు లబ్ధి చేకూర్చడమే కాంగ్రెస్ లక్ష్యం. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇస్తూ బీసీలకు న్యాయం చేస్తున్నట్లు నటించడం దుర్మార్గం. ముస్లింలకు అందిస్తున్న 4శాతం రిజర్వేషన్లనే రాజ్యాంగ విరుద్ధంగా కోర్టు పేర్కొంది. అయినా కాంగ్రెస్ ప్రభుత్వాలు.. సుప్రీంకోర్టులో స్టే తెచ్చుకొని కొనసాగించాయి. ఇప్పుడు అదే రిజర్వేషన్‌ను 10శాతానికి పెంచి బీసీలకు నష్టం కలిస్తున్నారు" అని కిషన్ రెడ్డి ఆరోపించారు. బీజేపీ చేసిన బీసీ కమిషన్ చట్టబద్ధంగా ఉంది. ఎంపీల్లో ఎక్కువ మంది బీసీలు.. బీజేపీ నుంచే ఉన్నారు. కొందరు మాటిమాటికి.. మోదీ కులాన్ని ఎంచుతున్నారు. ఆయన పుట్టుకతో బీసీ కాదని అంటున్నారు. ఆయన కులాన్ని మండల్ కమిషన్ ఆధారంగా బీసీల్లో చేర్చారు. విశ్వబ్రాహ్మణుల వంటి వందల కులాలు దశలవారీగా బీసీ జాబితాలోకి చేరాయి. ఇప్పుడు మోదీని కన్వర్టెడ్ బీసీ అంటారా? ఆయన కులాన్ని బీసీల్లోకి చేర్చిందే మీ ప్రభుత్వం కదా? బీసీ లంటేనే పడని కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు బీసీలకు పెద్దపీట వేస్తున్నట్లు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది" అని చురకలంటించారు. కాంగ్రెస్ తన హాయంలో ఒక్క బీసీని అయినా ప్రధానిగా కానీ ముఖ్యమంత్రిగా కానీ ఎంపిక చేసిందా.. అని ఆయన ప్రశ్నించారు.

## తెలంగాణకు నాలుగు రోజుల పాటు వర్షాలు



మొదటి పేజీ తరువాయి

ఛత్తీస్‌గఢ్, ఒడిశా మీదుగా వాయుగుండం కేంద్రం వరకు ఉపరితల ద్రోణి సగటు సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగుతుందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. రాగల నాలుగురోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, హన్మకొండ, జనగాం, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. శనివారం రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24 గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. నిజామాబాద్, వికారాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, ములుగు, వరంగల్, జనగాం, జయశంకర్, పెద్దపల్లి, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్‌లో వర్షాలు కురిశాయి. అత్యధికంగా ఆసిఫాబాద్ జిల్లా రవీంద్రనగర్‌లో 7.5, కౌటాలలో 7.4, లోనవెల్లి 6.7 సెంటీమీటర్ల భారీ వర్షపాతం నమోదైంది.

## హెచ్సీఏ అవకతవకల కేసులో మరో కీలక పరిణామం

హైదరాబాద్, జులై 25 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అవకతవకల కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. హెచ్సీఏ పర్యవేక్షణకు రిటైర్డ్ జస్టిస్ నవీన్ రావును హైకోర్టు నియామించింది. ఈ మేరకు శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు హెచ్‌సీఏలో అక్రమాలపై తెలంగాణ సీఐడీ దర్యాప్తు కొనసాగుతోంది. హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు, ట్రెజరరి శ్రీనివాస్ రావు, కోశాధికారి సీజే శ్రీనివాసరావు, సీఈవో సునీల్ కాంటే, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రాజేందర్‌యాదవ్, క్లబ్ అధ్యక్షురాలైన కవితను అధికారులు కస్టడీలోకి తీసుకొని విచారిస్తున్నారు. జగన్ మోహన్‌రావు అక్రమంగా ఎన్నికయ్యాడని సీఐడీ ప్రాథమికంగా గుర్తించింది. హెచ్‌సీఏ నిధుల మళ్లింపుపైనా దర్యాప్తు కొనసాగుతోంది.

## ఇంజినీరింగ్, వృత్తి విద్యా ఫీజుల నిర్ధారణకు కమిటీ

తెలంగాణ బ్యూరో, జులై 25 (తీన్మార్ న్యూస్): ఇంజినీరింగ్, వృత్తి విద్య కాలేజీల్లో ఫీజుల నిర్ధారణకు రివైజ్డ్ గైడ్ లైన్స్ కోసం ప్రభుత్వం అధికారుల కమిటీని ఏర్పాటు చేసింది. తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ జి.బాలకృష్ణ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సభ్యులుగా సాంకేతిక విద్య కమిషనర్ శ్రీదేవసే, ఎసీడీడీ కమిషన్, డైరెక్టర్ ఎన్.క్షితిజ, స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, డీటీసీపీ డైరెక్టర్ ఎస్. దేవేందర్ రెడ్డి, టీజీసీహెచ్ఈ సెక్రటరీ ప్రొ.శ్రీరామ్ వెంకటేశ్, జేఎన్ టీయూ హైదరాబాద్ రిజిస్ట్రార్ ప్రొ. కె. వెంకటేశ్వరరావు, ఓయూ డీన్ ప్రొ. ఎ. క్రిష్ణయ్య, తో పాటు కమిటీ చైర్మన్ కోరుకున్న విధంగా మరో ఇద్దరు విషయ నిపుణులతో కూడిన కమిటీనీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఇతర రాష్ట్రాల్లోని విధానాలను పరిశీలించనుంది. కళాశాలలు పాటిస్తున్న ప్రమాణఆలు, సౌకర్యాలను పరిశిలించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది.

## లాసెట్, పిజి ఈసెట్ ప్రవేశాలకు షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, జూలై 25 (తీన్మార్ న్యూస్): 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఎంఈ, ఎంటెక్, ఎంఫార్మసీ ప్రవేశాలకు నిర్వహించే TG లాసెట్ -2025, లా కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి లాసెట్ టీజీ పీజీఎల్ సెట్ -2025 అడ్మిషన్లకు సంబంధించి కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను శుక్రవారం (జూలై 25, 2025న) విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో జరిగిన అడ్మిషన్ల కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.


**లాసెట్, పీజీ లా సెట్-2025:**

లాసెట్-2025 కు సంబంధించి జూలై 26న లా సెట్ షెడ్యూల్ నోటిఫికేషన్ విడుదల కానుంది. ఆగస్టు 4 నుంచి 14 వరకు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్లు, ఆగస్టు 16, 17 తేదీల్లో వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఆగస్టు 22న సీట్ల కేటాయిపు, ఆగస్టు 22 నుంచి 25 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ కు అవకాశం కల్పించారు. ఇక పీజీ లాసెట్ (TG PGLCET-2025) అడ్మిషన్ల కోసం ఈ నెల 26న నోటిఫికేషన్ విడుదల కానుంది. ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 1 వరకు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్లు, సెప్టెంబర్ 3,4 తేదీల్లో వెబ్ ఆప్షన్లు, సెప్టెంబర్ 8న సీట్లు కేటాయించనున్నారు. సెప్టెంబర్ 9 నుంచి 13 వరతకు సెల్ఫ్ రిపోర్టింగ్ కు అవకాశం కల్పించారు.

**పిజి ఈసెట్2025**

జూలై 26న పీజీఈసెట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. ఆగస్టు 1 నుంచి 9 వరకు ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ అవకాశం ఉంటుంది. ఆగస్టు 10,12 తేదీలలో పీజీ ఈ సెట్ మొదటి విడత వెబ్ ఆప్షన్లు అవకాశం ఉండగా ఆగస్టు 16న పీజీఈ సెట్ సీట్ సీట్లు కేటాయించనున్నారు. ఆగస్టు 18 నుంచి 21 వరకు కాలేజీలల్లో విద్యార్థులు రిపోర్టు చేయాలని అధికారులు సూచించారు.లా కోర్సులలో ప్రవేశం పొందాలనుకుంటున్న విద్యార్థులు ఈ షెడ్యూల్‌ను గమనించాలని సూచించారు. కౌన్సెలింగ్ షెడ్యూల్‌కు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచబడతాయి. అభ్యర్థులు తరచుగా వెబ్‌సైట్‌ను సందర్శించి తాజా సమాచారం కోసం అప్‌డేట్‌గా ఉండాలని కోరారు.

## ఉమ్మడి జిల్లాలకు పదిమంది ప్రత్యేక ఆఫీసర్లు



తెలంగాణ బ్యూరో, జులై 25 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలకు పదిమంది ప్రత్యేక ఆఫీసర్లుగా ఐఏఎస్ లను నియమించింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సి.హరికిరణ్, నల్గొండకు అనిత రామచంద్రన్, హైదరాబాద్ కు ఇలంబర్తి, ఖమ్మం జిల్లాకు కె.సురేంద్ర మోహన్, నిజామాబాద్ కు హనుమంతు, రంగారెడ్డికి దివ్య, కరీంనగర్ కు సర్ఫరాజ్ అహ్మద్, మహబూబ్ నగర్ కు రవి, వరంగల్ కు కె. శశాంక, మెదక్ జిల్లాకు ఎ.శరత్ లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా ఉమ్మడి జిల్లాల్లో ప్రభుత్వ పథకాల అమలు తీరు, వర్షాకాల పరిస్థితులపై వీరు ఎప్పటికప్పుడు సీఎం రేవంత్ రెడ్డికి నివేదిక ఇవ్వనున్నట్టు సమాచారం.

# సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలి

## వైద్యులు సమయ పాలన పాటించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు జిల్లా, జూలై 25 (తీన్మార్ న్యూస్): వర్షాలు పడుతున్నందున సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని, నియంత్రణ చర్యలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. శుక్రవారం ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకొని, వర్షాకాలంలో వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ కు వచ్చే జ్వర పిడుతులకు ఏ ఏ పరీక్షలు చేస్తున్నారని, మందుల నిల్వలు సరిపడే విధంగా ఉన్నాయ అని, వివరాలు అడుగగా, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్. శ్రవణ్ కుమార్ జ్వరంతో బాధపడుతున్న ప్రతి వ్యక్తికి మలేరియా డెంగ్యూ ఆర్డిటి పరీక్షలు చేస్తున్నామని, దానితోపాటు దోమల నియంత్రణ చర్యలపై కూడా అవగాహన కల్పిస్తున్నామని, పెద్దవారికి టాబ్లెట్స్, చిన్నపిల్లలకు పౌడర్ రూపంలో ఉన్న మందులను చికిత్సగా ఇస్తున్నామని తెలిపారు. అనంతరం ఆయుష్ సెంటర్ను సందర్శించి ఎటువంటి సమస్యలతో ఆయుష్ సెంటర్కు ప్రజలు వస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకోగా, చర్మవ్యాధులు, కీళ్ల నొప్పులు, అనోరెక్టల్, సాధారణ జబ్బులతో ఎక్కువ వస్తున్నారని వారికి చికిత్సలు జేస్తున్నామని తెలిపారు. ఆశా కార్యకర్తలు ఫీవర్ సర్వే చేయాలని ప్రతిరోజు 20 ఇంటింటి సందర్శన భావించాలని దోమల నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్

డాక్టర్ శ్రవణ్ కుమార్, ఆయుష్ డాక్టర్ సంధ్య ఫార్మసిస్ట్ ఉషారాణి, ఆరోగ్య కార్యకర్తలు మంజుల, వసంత, ఆశా కార్యకర్తలు సుధారాణి, రేణుక, రజిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## జీపిఓ, సర్వేయర్ పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలి

### అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి



ములుగు జిల్లా, జూలై 25 (తీన్మార్ న్యూస్): ఈ నెల 27న నిర్వహించనున్న గ్రామ పరిపాలన అధికారి, లైసెన్సుడ్ సర్వేయర్ స్క్రీనింగ్ రాత పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి. అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 27వ తేదిన జరుగనున్న గ్రామ పరిపాలన అధికారి, లైసెన్సుడ్ పరీక్షలు నిర్వహణపై రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, పంచాయతి రాజ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పాలన అధికారి పరీక్షను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నామని, 26 మంది అభ్యర్థులు పరీక్ష వ్రాస్తున్నారని తెలిపారు. అలాగే లైసెన్సుడ్ సర్వేయర్ పరీక్ష జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కేంద్రంలో వ్రాత, ప్రాక్టికల్ పరీక్షలు అదే రోజు ఉదయం 10.00AM to 1.00 PM, సాయంత్రం 2.00 PM to 5.00 PMనిర్వహిస్తున్నట్లు తెలిపారు. 80 మంది అభ్యర్థులు పరీక్ష వ్రాస్తున్నారని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు చివరి నిమిషం వరకు వేచియుండకుండా ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. పరీక్ష నిర్వహణలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. ప్రశ్న, జవాబు పత్రాలను పోలీస్ భద్రత నడుమ తరలించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. మంచినీరు సరఫరా చేయాలని, మున్సిపల్, అధికారులు పరీక్షా కేంద్రాల్లో వ్యర్థాలు లేకుండా పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. సిబ్బంది, పరీక్ష వ్రాసే అభ్యర్థులకు పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్లు, వాచీలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, కాలిక్యులేటర్స్ తీసుకెళ్లడానికి అనుమతి లేదని, నిశిత పరిశీలన తదుపరి విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు అనుమతించాలని తెలిపారు. తనిఖీ చేసే అధికారులు పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్స్ తీసుకెళ్లడానికి అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా పకడ్బంధిగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశం, AO ములుగు, కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, సూపరింటెండెంట్ శివకుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో ఆటపాటలతో విద్యను బోధించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్




ములుగు జిల్లా, జూలై 25 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో నూతన సిలబస్ ప్రకారం ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను బోధించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం ములుగు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ లోని మల్లంపల్లి అంగన్ వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్వాడి లో తల్లులతో మాట్లాడారు. పిల్లలు ఇక్కడే భోజనం చేస్తున్నారా, లేదా ఆరా తీశారు. సామ్ పిల్లలు, మ్యామ్ పిల్లల గ్రోత్ ఎలా ఉందని, ఏ ఫుడ్ ఇస్తున్నారు, బాలమృతం ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలను ప్రతి ఒక్కరూ అంగన్వాడి కేంద్రానికి పంపాలని సూచించారు. కిచెన్ షేడ్ ను, స్వయంగా తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఉపయోగించి చిన్నారులకు ఆటపాటల ద్వారా విద్యను బోధించాలని, వారితో మమేకమై గేయాలు పాడించలన్నారు. అన్ని అంగన్వాడి కేంద్రాలలో నెలవారి సిలబస్ ను కచ్చితంగా అమలు చేయాలని అన్నారు. గర్భిణీలు, బాలింతలకు మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారం వేడివేడిగా ఇవ్వాలని సూచించారు. క్రమం తప్పకుండా పిల్లల బరువు, ఎత్తు తూచాలని, బరువు తక్కువగా ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టి సాధారణ బరువు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు ఇవ్వాల్సిన పోషకాహారంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. అతిగా బరువు తక్కువ ఉన్న పిల్లలను ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి రిఫర్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీ డబ్ల్యు ఓ టి. రవి, సిడిపిఓ కే. శిరీష, సూపర్వైజర్ ఖమురునిసా బేగం, అంగన్వాడి టీచర్లు మల్లికాంబ, ప్రియాంక, అంగన్వాడి పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మమ్మురంగా ఫర్టిలైజర్స్ షాపుల తనిఖీలు

### యూరియా ఫర్టిలైజర్స్ అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

### స్టాక్ ఉన్న విక్రయించకుంటే లైసెన్సుల రద్దు



మహబూబాబాద్ జిల్లా, జూలై 25 (తీన్మార్ న్యూస్): శుక్రవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా( 18 )మండలాలలో ఉన్నటువంటి ఫర్టిలైజర్స్, సీడ్స్, ఎరువుల దుకాణాలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఇన్చార్జి వ్యవసాయ శాఖ అధికారి అజ్మీరా శ్రీనివాసరావు అన్నారు. ప్రభుత్వం సూచనల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఈరోజు జిల్లాలోని అన్ని మండలాలలో ఉన్నటువంటి వ్యవసాయ ఫర్టిలైజర్స్ దుకాణాలలో వ్యవసాయ శాఖ అధికారులు, మండల విస్తరణ అధికారులు సంబంధిత సిబ్బంది అందరూ కలిసి ఎరువుల దుకాణాలను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు దుకాణాలలోని స్టాకును నిల్వ ఉన్న ప్రస్తుత స్టాకు వివరాలు ఆన్లైన్ రిజిస్టర్ గోడౌన్ లు క్రాస్ చెక్ చేశారు, రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే సంబంధిత డీలర్లు పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, స్టాకు అందుబాటులో ఉన్న పంపిణీ అమ్మకాలు చేయకుంటే వారి యొక్క లైసెన్సులను రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు, ప్రస్తుత సీజన్ అనుగుణంగా జిల్లాలో యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు, ఫర్టిలైజర్స్ దుకాణాల నుండి కొనుగోలు చేసిన యూరియా ఫెర్టిలైజర్స్ కి విత్తనాలకి ప్రతి బస్తా కి తప్పనిసరిగా బిల్లులు రసీదులు రైతులకు ఇవ్వాలని వారు కోరారు, కల్తీ విత్తనాలు ఎరువులు, విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారు అన్నారు. జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులకు నాణ్యమైన మంచి విత్తనాలు ఇవ్వాలని కలెక్టర్ కోరారు. జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో ఫర్టిలైజర్స్ షాపులలో తనిఖీలు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలు.

## వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి


### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జూలై 25 (తీన్మార్ న్యూస్): ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం చిట్యాల కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపీ, ఇన్‌పేషెంట్ రిజిస్టర్, ల్యాబ్‌లో రక్త పరీక్షల పరికరాలు, శస్త్రచికిత్స గదులను ఆయన పరిశీలించి వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రజలకు వైద్యసేవలపై నమ్మకం కలిగించాలని వివరించారు. ఆసుపత్రి చాలా బావుందని, రోజుకు ఎంత మంది ప్రజలు వైద్య సేవలకు వస్తున్నారని, రోజుకు ఎంతమంది వైద్యసేవలకు వస్తున్నారని అడుగగా 150 నుండి 200 మంది వరకు వస్తున్నారని ఓపి.సేవలు పెంచాలని వైద్యులను ఆదేశించారు. వైద్య సేవలకు ఎలాంటి వ్యాధితో బాధపడే వారు వస్తున్నారని వైద్యాదికారులను అడిగి తెలుసుకుని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలపై ప్రజలకు నమ్మకం కలిగించాలని సూచించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని అన్ని సమయాలలో వైద్య సేవలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఆసుపత్రిలో పరి శుభ్రత, సదుపాయాలు, వైద్య సేవలు మెరుగుగా ఉన్నాయని, ఎందుకు వైద్య సేవలకు ప్రజలు రావడం లేదని అన్నారు. అయితే ఇంకా మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందించాలని సూచించారు. 24 గంటల పాటు సేవలు అందుబాటులో ఉండాలని, తప్పనిసరి వైద్యులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యసేవలు అందించాలని తెలిపారు. అలాగే పాము, కుక్క కాటు వంటి ప్రమాదాల నివారణకు అవసరమైన మందులు, వ్యాక్సిన్ అన్నివేళల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రసూతి, చిన్న పిల్లల వైద్యులు నియామకం కొరకు చర్యలు తీసుకుంటామని, మీ మిత్రులు కానీ మీకు తెలిసిన వైద్యులు ఉంటే నియామకానికి చర్యలు తీసుకుంటామని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వాలియా నాయక్, డా శ్రీకాంత్, తహసీల్దార్ ఇమామ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్సీ తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు

### లెనిన్ వత్సల్ టోప్పో



మహబూబాబాద్ జిల్లా, జూలై 25 (తీన్మార్ న్యూస్): శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని బలపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని మందుల స్టోర్ గదిని, సిబ్బంది హాజరు వివరాల పట్టిక, ఇన్ పేషెంట్ ఔట్ పేషెంట్ ఓపీ రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సబ్ సెంటర్ల వారీగా ప్రజల యొక్క హెల్త్ వివరాలను సేకరించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రత్యేక మెడికల్ క్యాంపులను నిర్వహించాలని, సూచించారు, ఆరోగ్య కేంద్ర పరిధిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలన్నారు. వైద్యులు సిబ్బంది తప్పకుండా సమయపాలన పాటించాలని ఆదేశించారు. ప్రజలకు అందించే వైద్య ఆరోగ్య సేవలలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం అందించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా, జూలై 25 (తీన్మార్ న్యూస్): అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణులకు పౌష్టికాహారం అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖకు అనుబంధంగా ఉన్న బాల రక్షా భవన్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, సఖి వన్ స్టాప్ సెంటర్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం, చైల్డ్ హెల్ప్ లైన్ – 1098, పరకాల, భీమదేవరపల్లి, హనుమకొండ ఐసిడిఎస్ సిడిపివోలు, సూపర్వైజర్లతో శాఖా పరమైన అంశాలపై కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అనుబంధ సంస్థలు ముఖ్యంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అంగన్వాడి కేంద్ర లబ్ధిదారులకు అందించే సేవలు ప్రణాళిక ప్రకారం అందించాలన్నారు. గర్భిణులు ఎంత బరువు ఉన్నారు, ఎంత రక్త శాతం పెరుగుతున్నారనే వివరాలను నమోదు చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు తరచుగా వస్తున్నారా లేదా అనే వివరాలతో పాటు క్షేత్ర స్థాయిలో విచారించి ఆ వివరాలను అందజేయాలన్నారు. పలు అంశాలలో తక్కువగా అంగన్వాడి కేంద్రాలను సిడిపివోలు సందర్శించి వాటి బలోపేతానికి చర్యలు చేపట్టాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారుల సంఖ్య పెరగాలని అన్నారు. ఆయా గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలకు వస్తున్న చిన్నారుల సంఖ్య, ప్రభుత్వ పాఠశాలలకు ఎంతమంది వెళ్తున్నారు, ప్రైవేటు పాఠశాలలకు ఎంతమంది వెళ్తున్నారని వివరాలను నమోదు చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలను లోప పోషణ లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. బాలల పరిరక్షణ విభాగం, శిశు గృహకు సంబంధించిన అవసరాలను అడిగి తెలుసుకొని సత్వర చర్యలకు సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి, సిడిపివోలు విశ్వజ, స్వాతి, బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సిహెచ్ అవంతి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ ఎస్ భాస్కర్, పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ టి సుమలత, పర్యవేక్షణ అధికారులు బి, భాగ్యలక్ష్మి,కళ్యాణి, సరిత, సూపర్వైజర్లు అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## జేఎన్ఎస్ స్టేడియాన్ని పరిశీలించిన కలెక్టర్



హనుమకొండ జిల్లా, జూలై 25 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియాన్ని శుక్రవారం కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేడియాన్ని ఆమె కలియతిరిగారు. జేఎన్ఎస్ స్టేడియంలోని వసతి సౌకర్యాలను కలెక్టర్ డివైఎస్ఓ అశోక్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. మొదటగా అథ్లెటిక్ ట్రాక్ ను పరిశీలించారు. అనంతరం బాలబాలికల హాస్టల్ గదులను తనిఖీ చేశారు. అలాగే స్టేడియంలోని మేస్ హాస్టల్ ను, గ్యాలరీలను పరిశీలించారు. జేఎన్ఎస్ స్టేడియంలో క్రీడా వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే హనుమకొండ జేఎన్ఎస్ లో త్వరలో ఏర్పాటు చేసే తాత్కాలిక స్పోర్ట్స్ స్కూల్ సౌకర్యాలు ఏర్పాటుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా యువజన క్రీడా అధికారి గుగులోతు అశోక్ కుమార్, ఇంజనీరింగ్ అధికారులు, కోచ్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగుల్లో అద్భుతమైన ప్రతిభ, నైపుణ్యాలు ఉంటాయ్

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జూలై 25 (తీన్మార్ న్యూస్): దివ్యాంగుల్లో అద్భుతమైన ప్రతిభ, నైపుణ్యాలు ఉంటాయని,

అవకాశాలు కల్పిస్తే ప్రతిభకు వైకల్యం అడ్డుకాదని నిరూపిస్తారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం భారత ప్రభుత్వ సామాజిక న్యాయ, సాధికారిత మంత్రిత్వ శాఖకు చెందిన దివ్యాంగుల సాధికారత విభాగం ఆధ్వర్యంలో పర్పుల్ ఫెయిర్ 2025 ను సుభాష్ కాలనీలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో మహిళా శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు, పథకాల ద్వారా వారి ప్రతిభకు తగిన గుర్తింపు, ప్రోత్సాహం అందించాలని అన్నారు. మొట్ట మొదటి సారిగా మన జిల్లాలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల అభినందించారు. దివ్యాంగులల్లోని సృజనాత్మకత ను వెలికి తీయడానికి ఇదొక మంచి అవకాశమని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దివ్యాంగుల పథకాలు ప్రతి మారుమూల గ్రామ స్థాయికి చేర్చాలని, దివ్యాంగులను గుర్తించి వారి ప్రతిభ ఆధారంగా అవకాశాలు కపిస్తే వైకల్యం తమ ప్రతిభకు అడ్డు కాదని నిరూపిస్తారని తెలిపారు.

అధికారులు దివ్యాంగుల అవసరాలను గుర్తించి, వారికి తగిన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక శిక్షణా శిబిరాలు నిర్వహించి, వారి నైపుణ్యాలను మెరుగుపరిచే దిశగా దృష్టి పెట్టాలని సూచించారు. దివ్యాంగుల సంక్షేమం సంక్షేమ శాఖ బాధ్యతని, సంక్షేమం, సౌకర్యాలు కల్పనకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. దివ్యాంగులకు పాఠశాలల్లో విద్యాభ్యాసం, వృత్తి నైపుణ్యం, భవిత కేంద్రాలు నిర్వహణ, వారికి అవసరమైన పరికరాలు అందిస్తున్నామని తెలిపారు. నేను మీకు అభయం ఇస్తున్నాను దివ్యాంగులకు వర్తించే అన్ని పథకాలు క్షేత్రస్థాయిలో అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అన్ని వర్గాల సమన్వయంతో అభివృద్ధిలో దివ్యాంగులను భాగస్వాములను చేస్తూ చేయూతను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని బుద్ధిమాంద్యంతో బాధపడే దివ్యాంగుల సాధికారత కోసం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిసేబిలిటీఎస్ (National institute for the empowerment of persons with intellectual disabilities) సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 18 ఎన్‌జీవోల స్టాళ్లు ఏర్పాటు చేయగా, వారు తమ ఉత్పత్తులను ప్రదర్శించారు. యూత్ ఫర్ జాబ్స్ సంస్థ ఉద్యోగ మేళా కోసం స్టాల్ ఏర్పాటు చేసింది. అలీం కో, ఐజినిష్ఠ్ సంస్థలు తమ ఉత్పత్తులను ప్రదర్శించాయి. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్టాళ్లు పరిశీలించి దివ్యాంగులతో ప్రత్యేకంగా ముఖాముఖీ మాట్లాడారు. అన్ని స్టాళ్లను సందర్శించి, దివ్యాంగులు వేసిన పెయింటింగ్ కొనుగోలు చేసి నగదు చెల్లించి అభినందించారు. ఈ సందర్భంగా దివ్యాంగులుప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. ఈ కార్యక్రమంలో 600 కంటే ఎక్కువ దివ్యాంగులు, 300 IERPs, ఎన్‌జీవోలు తదితరులు పాల్గొన్నారు. డైరెక్టర్ డా. బి.వి. రామ్ కుమార్ దివ్యాంగులకు సౌకర్యాల కల్పన, అవసరమైన సేవల సమన్వయం కోసం ఆయన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, డీఈఓ రాజేందర్, వాసవి క్లబ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి ఏళ్ల కల సాకారం అయింది

**కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు**

**అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలై 25 (తీన్మార్ న్యూస్): కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలను కొత్తగూడెం క్లబ్‌లో మరియు పాల్వంచ కనకదుర్గ ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలకి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న పేదవారి కల నేడు సాకారమైంది. గత ప్రభుత్వ కాలంలో రేషన్ కార్డుల పంపిణీ ఆగిపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సమర్థంగా రేషన్ కార్డుల పంపిణీ చేపట్టింది అని తెలిపారు. ఇప్పటివరకు కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో మొత్తం 4,633 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయగా 7,962 కార్డుల్లో కుటుంబ సభ్యుల వివరాలు జతపరచడం జరిగింది. కొత్తగూడెం మండలంలో ప్రత్యేకంగా 1,733 కొత్త కార్డులు మంజూరు కాగా, 2,188 కార్డుల్లో కుటుంబ సభ్యుల వివరాలు చేర్చారు. ఇంకా దాదాపు 2,000 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని, 600 దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయని చెప్పారు. పాల్వంచ మండల పరిధిలో నూతనంగా 1727 మరియు కుటుంబ సభ్యుల వివరాలు జతపరిచినవి 3584 కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. గతంలో దొడ్డు బియ్యంతో పేదలకు ఇబ్బందిగా ఉండేది. ఇప్పుడు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం నాణ్యతతో పాటు, వారి ఆకలిని తీర్చడమే కాక, ఆర్థికాభివృద్ధికి దోహదపడుతోంది. ఈ తరహా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టాలని కోరుతున్నాం, అని శాసనసభ్యులు అన్నారు. కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేశాం. తక్కువ సమయంలోనే దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి, మంజూరు ప్రక్రియ చేపట్టాం. అలాగే, కుటుంబ సభ్యుల వివరాలను కూడా సమగ్రంగా నవీకరణ చేశాం,అని తెలిపారు. ప్రభుత్వం పేదవారి కోసం సరఫరా చేస్తున్న సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకొని వారు ఆర్థికంగా ముందుకెళ్లాలని కోరుకుంటున్నాం. ఇంకా ఎవరికైనా రేషన్ కార్డు మంజూరు కాకపోతే, వారు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని కలెక్టర్ వెల్లడించారు. అనంతరం శాసనసభ్యులకు కూనంనేని సాంబశివరావు మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చేతుల మీదుగా లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారిని రుక్మిణి, సంబంధిత శాఖల అధికారులు, రేషన్ కార్డుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి పెంపొందించేందుకు ప్రయోగశాల

**కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**నవోదయ విద్యాలయంలో సంకల్ప్ ల్యాబ్ ను ప్రారంభం**





వరంగల్ జిల్లా, జూలై 25 (తీన్మార్ న్యూస్): విద్యార్థులు విద్య విధానాలను అలవర్చుకొని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శుక్రవారం మామ్ నూర్ పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో పీఎం శ్రీ నిధి ద్వారా 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కృత్రిమ మేధో ఆధునిక సాంకేతిక నైపుణ్యాభివృద్ధి ( సంకల్ప్) ల్యాబ్ ను కలెక్టర్ ప్రారంభించారు. విద్యాలయానికి ముఖ్య అతిథిగా చేరుకున్న కలెక్టర్ డాక్టర్ సత్య శారదను ప్రిన్సిపల్ పూర్ణిమ, ఎన్సిసి స్కౌట్ గైడ్ విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధిని అందించేందుకు ప్రత్యేకమైన ప్రయోగశాలను పీఎం శ్రీ పాఠశాలల్లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ల్యాబ్ లో విద్యార్థులు రోబోటిక్స్ ఐ ఓ టి, బేసిక్ ఎలక్ట్రానిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రెన్యువల్ ఎనర్జీ సిస్టం వంటి అంశాలను ప్రయోగాత్మకంగా నేర్చుకోవాలని కోరారు. కలెక్టర్ విద్యార్థులతో స్వయంగా సంభాషించి ఇష్టపూర్వకంగా చదివి భావిభారత పౌరులు కావాలని కోరారు. విద్యార్థులను ఉత్తేజ పరుస్తూ భయాన్ని సంకోచతత్వాన్ని వీడాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. అనంతరం ఏక్ పేడ్ మాకే నామ్ లో భాగంగా విద్యాలయ ప్రాంగణంలో కలెక్టర్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పూర్ణిమ, సురేష్ రామలింగయ్య ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన యువతకు నైపుణ్య శిక్షణ కోసం ప్రత్యేక కార్యక్రమం

**భవిష్యత్తుకు భద్రత కోసం ఫర్నీచర్ తయారీలో శిక్షణా కార్యక్రమం**

**ఈనెల 29న కలెక్టరేట్ లో అవగాహన కార్యక్రమం**

**30 సంవత్సరాల లోపు గిరిజన యువకులకు అవకాశం**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలై 25 (తీన్మార్ న్యూస్): మన జిల్లా గిరిజన (ఆదివాసి) యువత భవిష్యత్తు కోసం ఆర్థికంగా, నైపుణ్య పరంగా ఎదగాలని జిల్లా యంత్రాంగం కృషి చేస్తోంది అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలు తెలిపారు. హైదరాబాదులోని కేంద్ర ప్రభుత్వ నేషనల్ లెవెల్ శిక్షణ సంస్థ నేషనల్ స్కిల్స్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ (NSTI) లో ప్రత్యేకంగా అమలు చేస్తున్న ఫర్నిచర్ ప్రొడక్షన్ అసిస్టెంట్ కోర్సులో మొదటి దశగా మన జిల్లాలోని పది మంది గిరిజన యువతకు అవకాశం కల్పించనున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. ఈ కోర్స్ మూడు నెలల పాటు కొనసాగుతుంది. కోర్సు ఫీజు రూ.5,000 కాగా, వసతి, భోజనానికి కలిపి మొత్తం రూ.15,000 వరకు ఖర్చవుతుంది అని తెలిపారు. కోర్సు ఫీజు 5000 రూపాయలను జిల్లా యంత్రాంగం ద్వారా భరించాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. మన జిల్లా అటవీ ప్రాంతం కావడం వల్ల టింబర్, ఇతర చెక్క సామాగ్రి అందుబాటులో ఉండటం వల్ల ఫర్నిచర్ రంగంలో యువతకు అవకాశాలు ఉన్నాయి. అందుకే ఈ కోర్సు ఎంపిక చేయడం జరిగింది అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ శిక్షణ పూర్తి చేసిన అనంతరం నెలకు రూ.15,000 పారితోషికంతో శిక్షణ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. NSTI నుండి శిక్షణ పొందిన వారికి హైదరాబాదులోని ప్రఖ్యాత సంస్థల నుండి తక్షణమే అప్రెంటిషిప్ అవకాశాలు లభిస్తాయి. శిక్షణ అనంతరం బ్యాంకుల సహకారంతో స్వయం ఉపాధి అవకాశాలను కూడా కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కోర్సు ద్వారా ప్రత్యేకంగా ఎస్టీ (ఆదివాసీ) యువతకు ప్రయోజనం కలిగేలా ప్రణాళిక రూపొందించినట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ దూరంగా ఉందని, ఒంటరిగా ఉండాలంటే ఎలా అని భయపడకుండా ఆసక్తి గల ఆదివాసి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన అనంతరం వచ్చే దఫాల్లో బాలికలకు కూడా ఈ అవకాశాన్ని అందుబాటులోకి తీసుకురానున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశం ద్వారా మీరు ఉద్యోగం పొందవచ్చు లేదా స్వయం ఉపాధి ప్రారంభించవచ్చు. మీ భవిష్యత్తు కోసం మూడు నెలలు కష్టపడండి అని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఫర్నిచర్ రంగంలో నైపుణ్యం పొందిన యువతకు దేశవ్యాప్తంగా అవకాశాలున్నాయి. ఇది భవిష్యత్ నిర్మాణానికి మనం వేసే ఒక మెట్టు అని అన్నారు. ఈ శిక్షణపై ఆసక్తిగల యువతకు అవగాహన కల్పించేందుకు జూలై 29న ఉదయం 11:00 గంటలకు జిల్లా కలెక్టరేట్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నాము. 30 ఏళ్ల లోపు వయస్సు కలిగిన ఆదివాసి యువకులు ఈ కార్యక్రమానికి హాజరై తమ పేర్లు నమోదు చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# తుది దశకి చేరుకున్న బతుకమ్మ కుంట అభివృద్ధి పనులు

**నిత్యం కలెక్టర్ రివ్యూ,పర్యవేక్షణలు**

**పంచతంత్ర థీమ్ తో పార్క్**

**జనగామ పట్టణం కి బతుకమ్మ కుంట స్పెషల్ అట్రాక్షన్**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**





జనగామ జిల్లా, జూలై 25 (తీన్మార్ న్యూస్): జనగామ పట్టణం కి స్పెషల్ అట్రాక్షన్ గా ఉండే బతుకమ్మ కుంట అభివృద్ధి పనులు పూర్తి కావచ్చాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. శుక్రవారం, పట్టణంలో గల బతుకమ్మ కుంటను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, తుది దశ కి చేరుకున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రూ. కోటి 50 లక్షలతో బతుకమ్మ కుంట అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని ఈ మేరకు బతుకమ్మ కుంటను పంచతంత్ర థీమ్ తో అభివృద్ధి చేస్తున్నామన్నారు. సుందరీకరణ నేపథ్యంలో గ్రిల్స్, గజిబోలు, వ్యాయామ పరికరాలు, చిన్నారుల ఆటస్థలం, ఆడుకునేందుకు పరికరాలు, చిన్న పార్కు ఏర్పాటుకు ప్రారంభించిన పనులనుసివిల్ వర్క్స్ వారం లోగ పూర్తి చేసి ,15 రోజుల్లోగా బతుకమ్మ కుంట ప్రారంభించేలా పనులు జరగాలన్నారు. ఈ సందర్భంగా చిన్న పిల్లలు ఆడుకునేందుకు ఏర్పాటు చేయనున్న అట వస్తువుల పరికరాల నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటి వరకు చెరువు పూడికతీత పనులు,వాకింగ్ ఏరియా, లైటింగ్, రైలింగ్, ఫెన్సింగ్, ఒక వాటర్ ట్యాంక్ పనులు అయిపోయాయని మిగతా పనులు కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. త్వరగా అభివృద్ధి పనులను పూర్తి చేసి పట్టణ వాసులకు బతుకమ్మ కుంట ని వాడుకలోకి తీసుక రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,డి ఈ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**ఆర్డీవోలు, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్షా సమావేశం**



హనుమకొండ జిల్లా, జూలై 25 (తీన్మార్ న్యూస్): గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తో కలిసి హనుమకొండ, పరకాల ఆర్డీవోలు, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండలాలకు సంబంధించి భూభారతి దరఖాస్తుల డేటా ఎంట్రీ, నోటీసుల తయారీ, జారీ సంబంధించిన వివరాలను తహసీల్దార్లు కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ భూభారతి దరఖాస్తులకు ఆన్లైన్ లో నోటీసులు తయారు చేసి అందించాలన్నారు. భూభారతి దరఖాస్తులు వంద శాతం డేటా ఎంట్రీ పూర్తికావాలన్నారు. గ్రామాల వారిగా వచ్చిన దరఖాస్తులకు సంబంధించి నోటీసులు జారీ చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. డేటా ఎంట్రీ కి తగిన సిబ్బందిని కేటాయించాలని తహసీల్దార్లకు సూచించారు. రెవెన్యూ గ్రామాల వారిగా డేటా ఎంట్రీ చేయాలన్నారు. భూభారతి దరఖాస్తుల డేటా ఎంట్రీ, నోటీసుల తయారీ, నోటీసుల జారీ, తదితర అంశాలపై ఆర్డీవోలు, తహసీల్దార్లకు కలెక్టర్, అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె. నారాయణ, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**వైద్యశాఖ అధికారులు ఫీవర్ సర్వే చేపట్టాలి**



జనగామ జిల్లా, జూలై 25 (తీన్మార్ న్యూస్): త్రాగునీటిని క్లోరినేషన్ చేయిస్తూ ఆయా తేదీలను రిజిస్టర్ లలో నమోదు చేయాలి. అధికారులను ఆదేశించిన రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క (దనసరి అనసూయ). శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో హైదరాబాదు నుండి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మాత్యులు సీతక్క ఉన్నతాధికారులు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, డైరెక్టర్ సృజన లతో కలిసి జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. జిల్లా నుండి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ (స్థానిక సంస్థలు), జిల్లా పరిషత్ సీఈవో మాధురిషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లాలో సీజనల్ వ్యాధుల పట్ల తీసుకుంటున్న చర్యలను అందుకు చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రధానంగా వైద్యశాఖ, పంచాయతీ శాఖ అధికారులు సంయుక్తంగా సమన్వయంతో క్షేత్రస్థాయిలో మారుమూల గ్రామాలలో పర్యటించాలన్నారు. వైద్య అధికారులు ఫీవర్ సర్వే చేపట్టాలని గ్రామపంచాయతీ అధికారులు శానిటేషన్ పై నిరంతరం దృష్టి పెడుతూ పారిశుద్ధ్యం మెరుగుపరచాలన్నారు. డ్రైనేజీలు శుభ్రపరచాలని, ఖాళీ ప్రదేశాలలో నిలువ ఉన్న నీటిని తక్షణం తొలగించాలని, వీలు కాని ప్రదేశాలలో మురుగు నీటిలో ఆయిల్ బాల్స్ వేయించాలన్నారు. జ్వరాలు రాకుండా దోమ లార్వా పెరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటిలోనూ వర్షపు నీరుకాని, గ్రామపంచాయతీ సరఫరా చేసిన నీరు కానీ నిలువ ఉంచరాదని, నీరునిలువ చేసుకున్న వాటిపై మూతలు పెట్టి భద్రపరుచుకోవాలన్నారు. డ్రై డే చేపట్టి, కొబ్బరి బోండాలు, పాడైన కూలర్లు, పాత టైర్లు తొలగింప చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అవగాహన పరచాలన్నారు. అపరిశుభ్రత ఉన్నచోట శుభ్రపరుస్తూ బ్లీచింగ్ చల్లించాలని దోమలు ఉన్నచోట ఫాగింగ్ చేపట్టాలన్నారు. మురుగు కాలువలలో దోమలు పెరగకుండా స్ప్రే చేయించాలన్నారు. త్రాగునీటి సరఫరాలో పైపులైన్ల లీకేజీ గుర్తించాలని మరమ్మతులు ఉంటే తక్షణం చేపట్టాలన్నారు. అదే విధంగా గ్రామపంచాయతీ ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులను శుభ్రపరచి త్రాగునీటిని క్లోరినేషన్ చేయించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. పనుల వివరాలను ప్రతిరోజు రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. గ్రామపంచాయతీ అధికారులు వర్షాలు కురుస్తున్నందున విష పురుగులు సంచరించకుండా చెత్త చెదారం తొలగింప చేస్తూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ వివరిస్తూ ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అధికారులను అప్రమత్తం చేశామని వర్షాలు నిరంతరంగా కురుస్తున్నందున కార్యకలాపాలను ముమ్మరంగా చేపడుతున్నామన్నారు. చెత్తాచెదారం తొలగిస్తూ అవసరమైన చోట వనమోత్సవాన్ని చేపట్టి మొక్కలు నాటిస్తున్నామన్నారు. వసతి గృహాలు, పాఠశాలలు, వైద్యశాలల్లో పర్యవేక్షణలు చేపడుతున్నామని తెలిపారు. డ్రై డే కార్యక్రమాలను నిరంతరంగా చేపడుతూ ప్రతి ఇంటిలోనూ వర్షపు నీటి నిల్వలు లేకుండా ప్రజలకు అవగాహన పరుస్తున్నామన్నారు. వైద్యశాలల్లో మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ శాఖ అధికారిణి స్వరూప, వైద్య శాఖ అధికారి మల్లికార్జున్ రావు, మిషన్ భగీరథ అధికారి శ్రీకాంత్, పంచాయతీరాజ్ ఇంజనీర్ శ్రీనివాసరావు లు తదితరులు పాల్గొన్నారు

# నూతన బీఓఎస్ చైర్మన్‌గా డా. చీకటి శ్రీనుకు బాధ్యతలు



హనుమకొండ కేయు, జూలై 25 (తీన్మార్ న్యూస్): కాకతీయ విశ్వవిద్యాలయం లోని ప్రభుత్వ పాలన మరియు మానవ వనరుల నిర్వహణ విభాగం నూతన బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ గా విభాగం అధ్యాపకులు డా. చీకటి శ్రీను నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం కేయూ రిజిస్టార్ ప్రొఫెసర్.వి. రామచంద్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాలనా విభాగధిపతి మరియు బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ డా. ఆకుతోట శ్రీనివాసులు నుండి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్. కే. ప్రతాపరెడ్డి, రిజిస్ట్రార్ వి. రామచంద్రం, మరియు విభాగం అధ్యాపకులకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విభాగం సీనియర్ ప్రొఫెసర్ పెద్దమళ్ళ శ్రీనివాసరావు, విభాగధిపతి డా. ఆకుతోట శ్రీనివాసులు, డా. చిర్ర రాజు, డా. గోపినాథ్, డా. శ్రీధర్ కుమార్ లొద్, డా. నాగన్న,డా. వెంకన్న, డా.బుర్రి ఉమశంకర్,డా. మోహన్,డా. పుల్లా శ్రీనివాస్,డా.బండి శ్రీనివాస్,డా. గడ్డం కృష్ణ, డా. సత్యనారాయణ, డా. బ్రహ్మయ్య, డా. ప్రవీణ్ కుమార్, డా. సత్యమ్మ, డా. దేవేంద్రచారి పోస్ట్ డాక్టరల్ పరిశోధకులు, విభాగం పరిశోధకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# సమస్యలపై చర్చించే చిత్తశుద్ధి ఏదీ

పార్లమెంటులో సమస్యపై ఎలా చర్చించాలన్న వ్యూహం కనబడడం లేదు. తాము వాయిదా తీర్మానాలు ఇస్తే చర్చ జరగాల్సిందే అన్న ధోరణిలో విపక్షలు ఉన్నాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఇది కుదరదు. వాయిదా తీర్మానాలు లేకున్నా అసవరమైన సందర్భాల్లో రూల్ పొజిషన్‌ను బట్టి సమస్యలపై చర్చకు అవకాశం ఉంది. దీనిని ఉపయోగించుకోవడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. ఎందుకంటే ఐదురోజులుగా పార్లమెంట్ ఎలాంటి కార్యలాపాలు లేకుండా సాగుతోంది. అనేక అంశాలు చర్చించాల్సి ఉంది. వారు కోరుకుంటునన బీహార్ ఓటరల్ జాబితాయే గాకుండా అనేక అంశాలు ఉన్నాయి. వాటిని ఎలా చర్చించాలో ప్రణాళిక లేకుండా పోతోంది. తమ గొంతు నొక్కుతున్నారని విపక్షనేత రాహుల్ చెప్పడం సిగ్గుచేటు.రూల్ ప్రకారం పోతే ప్రభుత్వమే దిగివస్తుంది. వచ్చినట్లు అంశం ఏదైనా చర్చిస్తారు. సమాధానం ఇస్తారు. అలా చేయడంలో విపక్ష పార్టీలో విఫలం అవుతున్నాయి. కేవలం వాయిదా తీర్మానాలు ఇవ్వడం, సభను అడ్డుకోవడం, బయటకు వచ్చి మీడియాతో మాట్లాడడం మాత్రమే చేస్తున్నారు. నిజానికి జాతీయ జలవిధానం, నదుల అనుసంధానం, రైతుల సమస్యలు చర్చించడానికి సమయం కావాలి. వీటిని ఎజెండగా చేసుకోవాలి. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణ మాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. విత్తనాలు, పురుగు మందుల వ్యాపారస్థులు నకిలీలతో రైతులను నిలువునా ముంచుతున్నారు. అధికారులు చోద్యం చూస్తున్నారు. బ్యాంకు అధికారులు, ఏజెంట్లు కలిసి రైతులకిచ్చే ఋణాలలో కోత పెడుతున్నారు. అడ్తిదారులు, కమీషన్ ఏజెంట్లు, మార్కెట్ అధికారులు, అంతిమంగా అందరూ రైతులను ముంచడానికే సిద్దంగా ఉంటున్నారు. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరిం చడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. గిట్టుబాటు ధరలు లేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకు సరిపోతుంది. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం కలసివచ్చినా ధరలు రాక నష్టపోతున్నారు. వీటికితోడు భారీ వర్షాలు దేశాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవాలి. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్దతలను అవలంబించాలి. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్నాయి. జలాశయాలు నిండుకుండల్లా మారాయి. ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరుతోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయాల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. ఉత్తరాదిలో అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. తాజాగా కూడా అలాంటి పరిస్థితిని చూస్తున్నాం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందించాల్సి ఉంది. పార్లమెంటులో ఇలాంటి సమస్యలు చర్చకు రావడం లేదు. ఎంతసేపు ఓటు బ్యాంక్ రాజకీయాలు తప్ప సమస్యలపై ఎంపిలకు అవగాహన లేకుండా పోతోంది. అలాగే వర్షాలతో నష్టపోయిన రైతులకు అండగా నిలిచి వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి. వ్యవసాయం పై కూడా జీతాయ విధానంతో ముందుకు సాగాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా, దిగుబడులు తగ్గించుకుని మన రైతులను ప్రోత్సహిచేలా చూసుకోవాలి. వివిధ రాష్ట్రాల్లో చెరువులను మింగిన పాపానికి ఇటీవల కురిసిన వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించు కోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకో వాలి. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి విదేశాలకు ఎగుమతులు చేసే విధంగా సన్నద్ధం కావాలి. ఆర్థికమాంద్యం ముంచుకొస్తున్న వేళ కేంద్రం ఇప్పటి నుంచే చర్యలు తీసుకోవాలి. వ్యవసాయ రంగం పురోగమిస్తే, ధాన్యం దిగుబడులు తగ్గితే తప్ప భారత ఆర్థికరంగం పురోగ మించదు. ఇప్పటికే వరిధాన్యం ఇబ్బడిముబ్బడిగా పండించడం వల్ల గోదాముల్లో మగ్గి పోతోంది. వాటిని వాడుకునే విధంగా కార్యక్రమాలు అమలు చేసుకోవాలి. అదేపనిగా వరి పండించకుండా ఇతర పంటలపైనా ప్రోత్సాహం కల్పించాలి. ఆధునిక వ్యవసాయం దిశగా పురోగమించాలి. నిరుద్యోగం పెరిగడంతో.. ప్రజలు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. వారిని వ్యవసాయం వైపు మళ్లించేలా పథకాలు చేపట్టాలి. తక్షణ ఉపాధికి ఇదొక్కటే ప్రత్యామ్నాయం కాగలదు. దీంతో ఆహార ఉత్పత్తులు కూడా పెరగ గలవు. కరువులు వచ్చినా, అధికంగా వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. ప్రధానంగా అనేకరకాల పప్పు ధాన్యాలు, వంట నూనెల దిగుమతులను పూర్తిగా నిషేధించుకుని, దేశీయంగా పండించుకునేలా వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. రైతులనే ప్రోత్సహించి పంటలనే కాపాడుకునేలా రైతాంగ విధానాలపై చర్చ చేయాలి. రైతులకి మేలు చేస్తానన్న ప్రభుత్వాల ప్రకటనలు ఆచరణలోకి రావడం లేదు. అంతెందుకు రైతులకు గిట్టుబాటును మించి ధరలు దక్కేలా చేస్తామన్న ప్రధాని మోడీ వాగ్దానాన్ని నెరవేర్చగలగాలి. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీలు రైతులను కుంగదీస్తున్నాయి. ఈ విధానాలనే పార్లమెంటులో చర్చించడం లేదు. రాజకీయ పార్టీల ప్రాధాన్యాలు మారాలి. ప్రజల సమస్యలను ఎంచుకున ముందకు సాగితేనే మంచిది.

# ఇలాంటి వ్యాజ్యంతో గేట్లు తెరిచినట్లే

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పాలన విషయంలో గల తేడాను కూడా ధర్మాసనం ప్రస్తావించింది.జమ్మూ కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం జమ్మూ కశ్మీర్ ను కేంద్రపాలిత ప్రాంతంగా తిరిగి ఏర్పాటు- చేయడం వల్ల రాజ్యాంగంలోని 7వ భాగంలోని 3వ అధ్యాయంలోని నిబంధనలు వర్తించబోవని జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం స్పష్టం చేసింది.జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలో మాత్రమే డీలిమిటేషన్ పక్రియ చేపట్టి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలను మినహాయించడం రాజ్యాంగ విరుద్ధమన్న వాదనను కూడా కోర్టు తిరస్కరించింది. రాజ్యాంగం ఆర్టికల్ 170(3) ప్రకారం డీలిమిటేషన్ కోసం వచ్చిన పిటిషన్ ను స్వీకరించడానికి వీలు లేదని కోర్టు పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం లోని సెక్షన్ 25 డీలిమిటేషన్ కు సంబంధించిన రాజ్యాంగం ఆర్టికల్ 170కి లోబడి ఉందని, దీని ప్రకారం 2026 లో చేపట్టనున్న జనాభా లెక్కల షెడ్యూల్ గణాంకాలను ప్రచురించిన తర్వాత మాత్రమే డీలిమిటేషన్ నిర్వహించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.అంతకు ముందు విచారణ సందర్భంగా పిటిషనర్ తరుపు న్యాయవాది తన వాదనలను వినిపిస్తూ, ఏపీ, తెలంగాణాలను మినహాయించి, కొత్తగా ఏర్పడిన జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలోనే అసెంబ్లీ, పార్లమెంటరీ నియోజకవర్గాల డీలిమిటేషన్ చేపట్టడం అసమంజసం, రాజ్యంగ విరుద్ధమని



పేర్కొన్నారు. జమ్మూ కశ్మీర్ కోసం చేపట్టిన డీలిమిటేషన్ పక్రియను ప్రస్తావిస్తూ, ఆంధప్రదేశ్ పునరవ్యవస్థీకరణ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత నియమింపబడిన ఏకై-క కమిషన్ ఈ డీలిమిటేషన్ కమిషన్ అని పిటిషనర్ తరుపు న్యాయవాది వాదించారు. ఈ సందర్భంలో సుప్రీంకోర్టు జస్టిస్ జోక్యం చేసుకుంటూ, కేంద్రం ఎప్పుడు డీలిమిటేషన్ చట్టం చేసినా అది అన్ని రాష్ట్రాలకు ఒకే విధంగా వర్తింపజేయాలన్నది మీ ఉద్దేశ్యమా అని న్యాయవాదిని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తరుపున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ కె.ఎం. నటరాజ్ తన వాదనలో ఆంధప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26ను ఎత్తిచూపారు. ఈ రాష్ట్రాలు డీలిమిటేషన్ పక్రియకోసం 2026 జనాభా లెక్కలవరకూ వేచి ఉండవలసిందేనని పేర్కొన్నారు. డీలిమిటేషన్ అనేది పెద్దఎత్తున చేపట్టవలసిన కసరత్తు అనీ, రాత్రికి రాత్రే దీనిని చేపట్టలేమని నాగరాజ్ వాదించారు. 2022లో ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్‌సింగ్ ధర్మాసనం తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. జమ్మూకశ్మీర్‌లో పునర్విభజన చేసే సమయంలో ఏపీ విభజన చట్టాన్ని పక్కన పెట్టి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించారని పేర్కొన్నారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ..170(3) అధికరణం ప్రకారం ఏపీ విభజన చట్టంలో సెక్షన్ 26కి పరిమితి ఉందని తెలిపింది. కేంద్ర పాలిత ప్రాంతాలతో పోల్చినప్పుడు రాష్ట్రాల్లో డీలిమిటేషన్‌కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉంటాయని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. జమ్మూకశ్మీర్‌పై ప్రత్యేక దృష్టి సారించారన్న పిటిషనర్ వాదనను న్యాయస్థానం తిరస్కరించింది. జమ్మూకశ్మీర్ కోసం జారీ చేసిన నియోజకవర్గాల పునర్విభజన నోటిఫికేషన్ నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణను మినహాయించడం.. ఏకపక్షం, వివక్ష కాదని స్పష్టం చెప్తూ పురుషోత్తం రెడ్డి పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేసింది.

# మాల్దీవులకు భారత్ అండ

న్యూఢిల్లీ : భారత్‌కు మాల్దీవులు అత్యంత విశ్వసనీయ దేశమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మన పొరుగు దేశంగా ఆ దేశానికి ప్రముఖ స్థానం ఉందని, ఆ దేశాన్ఇన అన్ని విధాలుగా ఆదుకుంటామని ప్రకటించారు. లైన్ ఆఫ్ క్రెడిట్ కింద రూ.4850 కోట్ల ఆర్థిక సాయం కొనసాగిస్తామన్నారు. ఆ దేశ అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జుతో భేటీ- అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. వాణిజ్య, రక్షణ మౌలిక వసతులు తదితర రంగాల్లో పరస్పర సహకారానికి ఇరు దేశాలు అంగీకరించాయని చెప్పారు. భారత్-మాల్దీవుల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి చర్చలు ప్రారంభమైనట్లు- ప్రధాని మోదీ పేర్కొన్నారు. ద్వైపాక్షిక పెట్టు-బడుల ఒప్పందం ఖరారుకు ఇరు దేశాలు కృషి చేయనున్నాయని చెప్పారు. భారత్ అనుసరించే 'పొరుగుకే తొలి ప్రాధాన్యం', 'మహాసాగర్' విధానాల్లో మాల్దీవులకు ముఖ్యమైన స్థానం ఉందన్నారు. రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేసుకునేందుకు ద్వీప దేశానికి భారత్ ఎప్పుడూ మద్దతిస్తుందని స్పష్టం చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం ఉదయం మాల్దీవులకు వెళ్లిన ప్రధాని మోదీకి అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు సహా కీలక మంత్రులు వెలెనా ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికారు. అనంతరం అక్కడి సైనికుల నుంచి ప్రధాని మోదీ గౌరవ వందనం స్వీకరించారు. ఇరుదేశాల మంత్రుల స్థాయిలో చర్చలతోపాటు- మోదీ, మొయిజ్జుల మధ్య భేటీలు జరిగాయి. ఈ సందర్భంగా పలు ద్వైపాక్షిక అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు- తెలిసింది.




## ప్రధాని విదేశీ పర్యటనల ఖర్చు రూ.350 కోట్లు

**2021 నుండి 2025 మధ్య మోడీ విదేశీ పర్యటనలు**

**వెల్లడించిన విదేశాంగ శాఖ**

**న్యూఢిల్లీ :** ప్రధాని మోడీ విదేశీ పర్యటనల కోసం రూ.350 కోట్లు ఖర్చు చేసినట్లు- కేంద్రం ప్రకటించింది. 2021 నుండి 2025 మధ్య ప్రధాని పర్యటనల కోసం దేశ ఖజానా నుండి సుమారు రూ. 300 కోట్లు- వరకు ఖర్చు చేసినట్లు విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ ఏడాది ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో అమెరికా, ఫ్రాన్స్, మారిషస్, థాయిలాండ్, శ్రీలంక, సౌదీ అరేబియా పర్యటనకు ఖర్చు చేసిన రూ.67 కోట్లు కూడా ఇందులో ఉన్నాయి. టిఎంసి రాజ్యసభ ఎంపి డెరెక్ ఒబ్రెయిన్ ప్రశ్నలకు విదేశాంగ మంత్రిత్వ శాఖ లిఖిత పూర్వక సమాధానమిచ్చింది. ఫిబ్రవరి 10 నుండి 13 మధ్య మోడీ ఫ్రాన్స్, అమెరికాలను సందర్శించారని, ఫ్రాన్స్ పర్యటనకు అత్యధికంగా 25 కోట్లు, అమెరికా పర్యటనకు రూ.16 కోట్టు ఖర్చు అయ్యాయని డేటా వెల్లడించింది. ఏప్రిల్ 3-6ల మధ్య థాయిలాండ్, శ్రీలంక పర్యటనలకు రూ.9 కోట్లకు పైగా ఖర్చయింది. థాయిలాండ్‌కు రూ.4 కోట్ల 92 లక్షలు, శ్రీలంకకు రూ.4 కోట్ల 46 లక్షలు). ఏప్రిల్ 22-23 మధ్య సౌదీ అరేబియాకు వెళ్లారు. ఈ పర్యటనకు రూ.15 కోట్ల 54 లక్షల 03వేల 792.47 ఖర్చయింది. మార్చి 11-12 మధ్య ప్రధాని మారిషస్‌కు, జులై 15-19 తేదీల మధ్య సైప్రస్, కెనడా , క్రొయేషియా మరియు ఘనాల్లో పర్యటించారు. జులై 2-9ల మధ్య ట్రినిడాడ్, టబాగో, అర్జెరటీ-నా, బ్రెజిల్ మరియు నమీబియాలను సందర్శించారు. కానీ ఈ బిల్లులు పూర్తికానందున ఖర్చుల వివరాలను వెల్లడించలేదు. 2024 లో, ఫిబ్రవరి 13-15 మధ్య ప్రధాని యుఎఇ, ఖతార్‌లను సందర్శించారు. ఆ సమయంలో దేశ ఖజానా 3 కోట్ల14 లక్షల30వేల 607 రూపాయలు ఖర్చు చేయగా, మార్చి 22-23 మధ్య భూటాన్ పర్యటనకు 4కోట్ల 50లక్షల27వేల 271రూపాయలు ఖర్చు చేసింది. జూన్ 13-14 మధ్య ఇటలీ పర్యటన కోసం రూ. 14కోట్ల 36లక్షల 55వేల 289 ఖర్చు చేసింది. జులై8-10 మధ్య ఆస్ట్రియా మరియు రష్యా పర్యటనల కోసం వరుసగా రూ. 4 కోట్లకు పైగా, రూ. 5 కోట్లకు పైగా ఖర్చు చేసింది. 2024 ఆగస్టు 21-23 మధ్య జరిగిన రెండు పర్యటనల కోసం ఈ క్రింది ఖర్చు చేసినట్లు- విదేశాంగ శాఖ తెలిపింది. పోలాండ్ కు రూ.10 కోట్లకు పైగా, ఉక్రెయిన్‌కు రూ.2కోట్లకు పైగా ఖర్చు చేసింది.సెప్టెంబర్ 3-5 మధ్య బ్రూనై పర్యటనకు కేంద్రం రూ కోట్లకు పైగా ఖర్చు చేయగా సింగపూర్ పర్యటన కోసం రూ.7కోట్లకు పైగా ఖర్చు చేసింది. సెప్టెంబర్ 21-23 మధ్య అమెరికా పర్యటన కోసం కేంద్రం రూ.15కోట్ల 33లక్షల 76వేల 348 ఖర్చు చేసింది. అక్టోబర్ 10-11 మధ్య తేదీలలో లావో డిపిఆర్ పర్యటనకు రూ.3 కోట్లు- ఖర్చు చేసింది. అక్టోబర్ 22-23 తేదీలలో జరిగిన రష్యా పర్యటనకు రూ.10 కోట్లకు పైగా ఖర్చు చేసింది. 2024లో నవంబర్ 16-21 మధ్య నైజీరియా (రూ.4,46,09,640), బ్రెజిల్ (రూ.5,51,86,592) మరియు గయానాల్లో (రూ.5,45,91,495) ఖర్చయ్యాయి. డిసెంబర్ 22న కువైట్ పర్యటన కోసం రూ.2 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు- తెలిపింది. 2023లో మే 19 నుండి డిసెంబర్ 1 వరకు ప్రధాని మోడీ 11 దేశాలకు ఆరు సార్లు పర్యటించారు. ఖర్చులు జపాన్ (రూ.17,19,33,365), ఆస్ట్రేలియా (రూ.6,06,92,057), అమెరికా (రూ.22,89,68,509), ఫ్రాన్స్ (రూ.13,74,81,530, దక్షిణాఫ్రికా (రూ.6,11,37,355), యుఎఇకి రూ.4 కోట్ల 28 లక్షల 88వేల 197రూపాయలు ఖర్చైనట్లు- విదేశాంగశాఖ వెల్లడించింది.

# ఇందిరాగాంధీ రికార్డు బద్దలుకొట్టిన మోదీ

**ప్రధానిగా నరేంద్ర మోదీ సరికొత్త రికార్డు**

**ఎలాంటి విరామం లేకుండా దేశాన్ని అత్యధిక కాలం పరిపాలించిన ప్రధానిగా మోదీ**

**ఇవాళ్టితో ఆయన ప్రధానిగా బాధ్యతలు చేపట్టి 4,078 రోజులు పూర్తి**

**ఇంతకుముందు ఈ రికార్డు దివంగత ప్రధాని ఇందిరాగాంధీ పేరిట**

ప్రధానిగా నరేంద్ర మోదీ సరికొత్త రికార్డు సృష్టించారు. ఎలాంటి విరామం లేకుండా దేశాన్ని అత్యధిక కాలం పరిపాలించిన ప్రధానిగా ఇందిరాగాంధీ పేరిట ఉన్న రికార్డును మోదీ అధిగమించారు. ఇవాళ్టితో ఆయన ప్రధానిగా బాధ్యతలు చేపట్టి 4,078 రోజులు పూర్తిచేసుకున్నారు. దీంతో దేశానికి ఏకబిగిన ఎక్కువ కాలం ప్రధానిగా పనిచేసిన రెండో వ్యక్తిగా నిలిచారు. దివంగత ఇందిరాగాంధీ 1966 జనవరి 24 నుంచి 1977 మార్చి 24 వరకు 4,077 రోజులు ప్రధానిగా ఉన్నారు. అయితే, దేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మొదట ఆ రికార్డు సాధించిన విషయం తెలిసిందే. 2014, మే 26న నరేంద్ర మోదీ తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం జరిగిన రెండు లోక్‌సభ ఎన్నికల్లోనూ ఆయన బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చారు. దీంతో వరసగా మూడు లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీలకు విజయాన్ని అందించిన ఘనత నెహ్రూ, మోదీలకు దక్కింది. అలాగే స్వాతంత్ర్యం తర్వాత జన్మించి అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన కాంగ్రెసేతర వ్యక్తిగా మోదీ రికార్డుకెక్కారు. లోక్‌సభలో రెండు సార్లు పూర్తిస్థాయి మెజార్టీతో అధికారంలో వచ్చిన కాంగ్రెసేతర పార్టీ నేతగా కూడా ఆయన చరిత్ర సృష్టించారు. ఇందిరాగాంధీ (1971) తర్వాత అత్యధిక మెజార్టీతో అధికారం చేపట్టిన ప్రధానిగా నిలిచారు. అటు, సీఎంగా, ప్రధానిగా దీర్ఘకాలం కొనసాగిన ఖ్యాతి మోదీకే చెందుతుంది. 2001 అక్టోబర్ 7న తొలిసారి గుజరాత్ సీఎం అయిన మోదీ.. 2014లో ప్రధాని అయ్యేవరకు ఆ పదవిలో కొనసాగారు. అప్పటినుంచి ప్రధానిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గుజరాత్ సీఎంగా 2002, 2007, 2012 ఎన్నికల్లో బీజేపీని గెలిపించారు. అదేవిధంగా 2014, 2019, 2024లో ప్రధాని అభ్యర్థిగా కమలం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు. దాంతో దేశంలో సీఎంలు, ప్రధానమంత్రులందరిలో వరసగా ఆరు ఎన్నికల్లో ఒక పార్టీపక్ష నేతగా ఎన్నికైన ఏకైక నేతగా నరేంద్ర మోదీ రికార్డుకెక్కారు.

# పటిష్ఠ స్థితిలో ఇంగ్లండ్

**మాంచెస్టర్ టెస్టుపై పట్టు కోల్పోతున్న భారత్**

**తొలి ఇన్నింగ్స్‌లో 544/7**

**రూట్ రికార్డుల మోత**

మాంచెస్టర్ : ప్రతిష్ఠాత్మక అండర్సన్-టెండూల్కర్ టెస్టు సిరీస్‌లో మాంచెస్టర్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న నాలుగో మ్యాచ్ క్రమంగా భారత్ చేతుల్లోంచి జారిపోతున్నది. జీవం లేని పిచ్‌పై ఇంగ్లిష్ బ్యాటర్లు పరుగుల పండుగ చేసుకుంటుండంతో ఆ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో భారీ ఆధిక్యం దిశగా సాగుతున్నది. ఇంగ్లండ్ దిగ్గజ బ్యాటర్ జో రూట్ (248 బంతుల్లో 150, 14 ఫోర్లు) ఒకే ఇన్నింగ్స్‌లో ముగ్గురు క్రికెట్ దిగ్గజాల రికార్డులను తిరగరాస్తూ చిరస్మరణీయ శతకంతో కదం తొక్కడంతో ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఆ జట్టు మూడో రోజు ఆట ముగిసే సమయానికి 7 వికెట్ల నష్టానికి 544 పరుగులు చేసింది. కెప్టెన్ బెన్ స్టోక్స్ (77 బ్యాటింగ్), ఒలీ పోప్ (71) రాణించడంతో ఆ జట్టు ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 186 పరుగుల కీలక ఆధిక్యం సాధించి మ్యాచ్‌పై పూర్తి పట్టు సాధించింది. రెండో రోజంత దూకుడు లేకపోయినా ఇంగ్లిష్ జట్టు నిలకడగా ఆడుతూ ఆధిపత్యాన్ని కొనసాగించింది. రెండో రోజు మాదిరిగానే భారత పేసర్లు మూడో రోజూ నిరాశపరిచారు. వాషింగ్టన్ సుందర్ (2/57) కీలక వికెట్లు తీయగా ఆఖర్లో జడేజా (2/117), బుమ్రా (1/95) మెరవడం ఒక్కటే మూడో రోజు భారత్‌కు ఊరట!

**నిలకడగా ఆడి..**

రెండో రోజు బజ్‌బాల్ దూకుడుతో అలరించిన ఇంగ్లండ్.. మూడో రోజు నిలకడగా ఆడింది. ఉదయం సెషన్‌లో రూట్, పోప్.. భారత బౌలర్లకు ఏమాత్రం అవకాశమివ్వకుండా జాగ్రత్తపడ్డారు. ఈ జోడీని విడదీసేందుకు కెప్టెన్ గిల్.. పదేపదే బౌలర్లను మార్చినా ఫలితం శూన్యం. 22 పరుగుల వద్ద రూట్ రనౌట్ ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకోగా 63వ ఓవర్లో అన్షుల్ వేసిన ఓవర్లో పోప్ ఇచ్చిన క్యాచ్‌ను కీపర్ జురెల్ జారవిడవడంతో భారత్ కీలక అవకాశాలు నేలపాలయ్యాయి. ఈ ద్వయం అర్ధ శతకాల తర్వాత స్వేచ్ఛగా బ్యాటింగ్ చేసింది.




**బ్రేక్ ఇచ్చిన వాషింగ్టన్**

క్రీజులో పాతుకుపోయిన ఈ జోడీని లంచ్ విరామం తర్వాత ఎట్టకేలకు వాషింగ్టన్ విడదీయడంతో భారత ఆటగాళ్లలో కొంత జోష్ వచ్చింది. అతడు వేసిన 77వ ఓవర్లో పోప్.. స్లిప్స్‌లో రాహుల్‌కు క్యాచ్ ఇవ్వగా రెండు ఓవర్ల తర్వాత బ్రూక్ (3) ముందుకొచ్చి ఆడబోయి స్టంపౌట్ అయ్యాడు. కానీ స్టోక్స్ అండతో రూట్.. ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. జడేజానే వేసిన ఓవర్లో బౌండరీతో 90లలోకి వచ్చిన రూట్.. అన్షుల్ 95వ ఓవర్లో బౌండరీతో టెస్టుల్లో 38వ శతకాన్ని నమోదుచేశాడు. కొత్త బంతి తీసుకున్నా భారత బౌలర్లు ఏమాత్రం ప్రభావం చూపకపోవడంతో రూట్, స్టోక్స్ సునాయసంగా పరుగులు రాబట్టారు. టీ విరామానికి ఇంగ్లండ్ ఆధిక్యాన్ని 75 రన్స్‌కు పెంచుకుంది. టీ తర్వాత ఈ జోడీ అదే జోరు కొనసాగించడంతో ఆతిథ్య జట్టు భారీ స్కోరు దిశగా పయనించింది. రూట్‌కు అండగా నిలబడ్డ స్టోక్స్.. వాషింగ్టన్ ఓవర్లో సింగిల్ తీసి 97 బంతుల్లో టెస్టుల్లో 36వ హాఫ్ సెంచరీని నమోదుచేశాడు. అయితే 66 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద కాళ్లకు తిమ్మిర్లు రావడంతో అతడు రిటైర్డ్‌హర్ట్‌గా మైదానాన్ని వీడాడు.

**కొస'మెరుపులు'**

మూడో సెషన్ డ్రింక్స్ విరామం తర్వాత టీమ్‌ఇండియాకు కలిసొచ్చింది. జడ్డూ బౌలింగ్‌లో ముందుకొచ్చి ఆడబోయిన రూట్.. స్టంపౌట్ అయ్యాడు. స్టోక్స్ స్థానంలో వచ్చిన స్మిత్ (9)ను బుమ్రా పెవిలియన్‌కు పంపాడు. సిరాజ్ బౌలింగ్‌లో వోక్స్ (4) క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. స్టోక్స్ మళ్లీ వచ్చి డాసన్ (21*)తో కలిసి మరో వికెట్ పడకుండా జాగ్రత్తపడ్డాడు.

**సంక్షిప్త స్కోర్లు**

భారత్ తొలి ఇన్నింగ్స్: 358 ఆలౌట్ (సాయి 61, జైస్వాల్ 58, స్టోక్స్ 5/72, ఆర్చర్ 3/73)బీ

ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్: 135 ఓవర్లలో 544/7 (రూట్ 150, డకెట్ 94, వాషింగ్టన్ 2/57, జడేజా 2/117)

**రూట్ @2**

ఆధునిక క్రికెట్ దిగ్గజాలలో ఒకడిగా వెలుగొందుతున్న రూట్ మూడో రోజు రికార్డుల దుమ్ముదులిపాడు. ఈ మ్యాచ్‌లో అతడు ఒకే ఇన్నింగ్స్‌లో ముగ్గురు దిగ్గజాల రికార్డులను చెరిపేసి టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్లలో రెండో స్థానంలో నిలిచాడు. మూడో రోజు వ్యక్తిగత స్కోరు 32 వద్ద అతడు.. టెస్టులలో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్లలో రాహుల్ ద్రవిడ్ (13,288), జాక్వస్ కలిస్ (13,289) రికార్డులను అధిగమించి థర్డ్ హయ్యస్ట్ స్కోరర్‌గా నిలిచాడు. ఆ తర్వాత శతకం సైతం పూర్తిచేసిన రూట్.. 120 పరుగుల వద్ద రికీ పాంటింగ్ (13,378) రికార్డునూ బ్రేక్ చేసి రెండో స్థానానికి దూసుకెళ్లాడు. టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్లలో మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ (15,921) అగ్రస్థానంలో ఉన్నాడు. 2012లో టెస్టు అరంగేట్రం చేసిన రూట్.. ఇప్పటిదాకా 157 టెస్టులాడి 286 ఇన్నింగ్స్‌లలో ఈ ఘనతను అందుకున్నాడు. అతడి ఖాతాలో 38 శతకాలు, 66 అర్ధశతకాలు ఉన్నాయి.

# చరిత్ర సృష్టించిన కోనేరు హంపి, దివ్య దేశ్‌ముఖ్



చెస్ ప్రపంచ కప్‌లో భారత్ చరిత్ర సృష్టించింది. చెస్ వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరుకున్న మొదటి భారత క్రీడాకారిణిగా దివ్య దేశ్‌ముఖ్ నిలిచింది. ఫైనల్ చేరిన రెండో భారత క్రీడాకారిణిగా తెలుగు తేజం, గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి నిలిచింది. అంతకు ముందు ఫిడె చెస్ వరల్డ్ కప్ సెమీఫైనల్లోకి ప్రవేశించిన తొలి భారత క్రీడాకారిణిగా కోనేరు హంపి చరిత్ర సృష్టించగా, ఈ జాబితాలో రెండో క్రీడాకారిణిగా దివ్య దేశ్‌ముఖ్ నిలిచింది. భారతదేశానికి చెందిన గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి ఫిడే చెస్ ప్రపంచ కప్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. గురువారం రాత్రి జరిగిన సెమీ-ఫైనల్ టై బ్రేక్‌లో చైనాకు చెందిన టింగ్‌జీ లేయిని ఓడించి కోనేరు హంపి ఫైనల్లోకి ప్రవేశించింది. ఈ విజయంతో కోనేరు వచ్చే ఏడాది జరగనున్న కాండిడేట్స్ టోర్నమెంట్‌కు నేరుగా అర్హత సాధించారు. ఫైనల్లో భారత్‌కే చెందిన దివ్య దేశ్‌ముఖ్‌తో హంపి తలపడనుంది.చెస్ ప్రపంచకప్‌లో రెండో సెమీఫైనల్ భారత గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి, చైనాకు చెందిన టింగ్‌జీ లేయి మధ్య జరిగింది. అయితే ఈ సెమీఫైనల్‌లో 2 క్లాసికల్ లెగ్‌లు డ్రాగా ముగియడంతో ఫలితాన్ని తేల్చడానికి టై బ్రేక్ నిర్వహించాల్సి వచ్చింది. గురువారం రాత్రి జరిగిన టైబ్రేక్‌లో చైనా క్రీడాకారిణి టింగ్‌జీని 5-3 తేడాతో ఓడించి కోనేరు హంపి ఫైనల్‌కు చేరుకుంది. చెస్ వరల్డ్ కప్‌లో ఫైనల్ చేరడం ఆమెకు ఇదే తొలిసారి. ఫిడే మహిళల చెస్ వరల్డ్ కప్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. తొలిసారి ఇద్దరు భారత క్రీడాకారిణులు ఫైనల్ చేరుకున్నారు. తెలుగు తేజం, భారత గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి, 19 ఏళ్ల టీనేజ్ సంచలనం దివ్య దేశ్‌ముఖ్ ఫైనల్లో తలపడనున్నాయి. FIDE మహిళల చెస్ ప్రపంచ కప్ ఫైనల్ చేరుకున్న తొలి భారత క్రీడాకారిణి దివ్య. గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి సైతం ప్రపంచ ఛాంపియన్, మాజీ ఛాంపియన్లను ఓడించి ఫైనల్ చేరింది. చెస్ వరల్డ్ కప్ ఫైనల్లో ఇద్దరు భారత క్రీడాకారిణులు తలపడనుండటంతో ప్రపంచం దృష్టి వీరి ఫైనల్ మ్యాచ్‌పై పడింది.

# పరుగుల వర్షం కురిపిస్తున్న తిలక్ వర్మ



తిలక్ వర్మ ప్రస్తుతం ఇంగ్లాండ్‌లో పరుగుల వర్షం కురిపిస్తున్నాడు. ఈ టీమిండియా బ్యాటర్ ఇప్పటి వరకు రెండు సెంచరీలు చేశాడు. ఈ క్రమంలో ఇంగ్లండ్ గడ్డపై ఫోర్లు, సిక్సర్ల వర్షం కురిపిస్తున్నాడు. ఒకవైపు భారత జట్టు ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్ ఆడటంలో బిజీగా ఉండగా, మరోవైపు ఇంగ్లాండ్‌లో జరిగిన కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో తన అద్భుతమైన ప్రదర్శనతో తిలక్ వర్మ బౌలర్ల పాలిట యముడిలా మారాడు. 2025 కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో హాంప్‌షైర్ తరపున ఆడుతున్న తిలక్ వర్మ నాటింగ్‌హామ్‌షైర్‌పై 112 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. దాని ఆధారంగా హాంప్‌షైర్ ఈ మ్యాచ్‌లో అద్భుతమైన పునరాగమనం చేసింది. ఈ సమయంలో, అతను పాకిస్తాన్ దిగ్గజ బౌలర్‌పై సత్తా చాటాడు.కౌంటీ ఛాంపియన్‌షిప్ 2025 డివిజన్-1లో జరిగిన 47వ మ్యాచ్‌లో, హాంప్‌షైర్ బ్యాటర్ తిలక్ వర్మ నాటింగ్‌హామ్‌షైర్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. అతను 256 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్సర్లతో 112 పరుగులు చేశాడు. ఈ సమయంలో, అతను పాకిస్తాన్ బౌలర్ మహ్మద్ అబ్బాస్ బౌలింగ్‌లో రెచ్చిపోయాడు. అతని అద్భుతమైన ఇన్నింగ్స్ ఆధారంగా, హాంప్‌షైర్ మూడవ రోజు ఆట ముగిసే సమయానికి 6 వికెట్లకు 367 పరుగులు చేసింది.అంతకుముందు, నాటింగ్‌హామ్‌షైర్ తన తొలి ఇన్నింగ్స్‌ను 8 వికెట్లకు 578 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. హాంప్‌షైర్ ఇంకా నాటింగ్‌హామ్‌షైర్ కంటే 211 పరుగులు వెనుకబడి ఉంది. ఈ మ్యాచ్‌లో, తిలక్ వర్మ బ్యాటింగ్‌కు వచ్చేసరికి, జట్టు స్కోరు 2 వికెట్లకు 111 పరుగులు. ఆ తర్వాత, అతను జాగ్రత్తగా ఆడటం ప్రారంభించి ఒక ఎండ్‌లో నిలిచిపోయాడు. మరోవైపు, హాంప్‌షైర్ 173 పరుగుల వద్ద నాలుగు వికెట్లు కోల్పోయింది. కానీ తిలక్ వర్మ, కెప్టెన్ బిన్ బ్రౌన్ (28 పరుగులు) కలిసి ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు.తిలక్, బ్రౌన్ ఐదవ వికెట్‌కు 58 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. బ్రౌన్ ఔట్ అయిన తర్వాత, ఫెలిక్స్ ఆర్గాన్ (71 నాటౌట్) తిలక్‌కు మద్దతుగా నిలిచాడు. ఆరో వికెట్‌కు ఇద్దరూ 126 పరుగులు జోడించారు. ఈ సమయంలో తిలక్ వర్మ ఈ సీజన్‌లో తన రెండవ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. ఈ సమయంలో అతను నాటింగ్‌హామ్‌షైర్ బౌలర్లు మహ్మద్ అబ్బాస్ , జోష్ టంగ్, బ్రెట్ హట్టన్, ఫర్హాన్ అహ్మద్‌లపై పరుగుల వర్షం కురిపించాడు. అంతకుముందు అతను తన తొలి మ్యాచ్‌లోనే సెంచరీ చేసిన సంగతి తెలిసిందే.కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో తన తొలి మ్యాచ్‌లోనే తిలక్ వర్మ సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్ హాంప్‌షైర్, ఎసెక్స్ మధ్య జరిగింది. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో తిలక్ వర్మ ఎసెక్స్‌పై 241 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్సర్లతో 100 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్ డ్రా అయింది. ఆ తర్వాత, వూస్టర్‌తో జరిగిన రెండవ మ్యాచ్‌లో, అతను 56, 47 పరుగుల ఇన్నింగ్స్‌లు ఆడాడు. తిలక్ వర్మ తొలిసారి కౌంటీ క్రికెట్ ఆడుతున్నాడు.

# గిల్ మైండ్‌సెట్‌ను మార్చుకోవాలి

**మాజీ క్రికెటర్ మైఖేల్ వాన్ సూచన**



ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్‌లో టీమిండియా పుంజుకోవాలంటే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన మైండ్‌సెట్‌ను మార్చుకోవాలని మాజీ క్రికెటర్ మైఖేల్ వాన్ అన్నాడు. విరాట్ కోహ్లీ తరహాలో దూకుడుగా కెప్టెన్సీ చేయాలని సూచించాడు. మాంచెస్టర్ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్ట్‌లో టీమిండియా వెనుకంజలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 358 పరుగులే చేసింది. అనంతరం ఇంగ్లండ్ దూకుడుగా తమ తొలి ఇన్నింగ్స్‌ను ప్రారంభించింది. ఓపెనర్ బాజ్ బాల్ గేమ్‌తో ఎదురుదాడికి దిగడంతో ఒక్క సెషన్‌లోనే 148 పరుగులు చేసింది.రెండో రోజు ఆట అనంతరం శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీపై మాట్లాడిన మైఖేల్ వాన్.. ఇలా అయితే కష్టమని చెప్పాడు. మైదానంలో దూకుడుగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించాడు. మూడో రోజు ఆటలో మెరుగైన ప్రదర్శన చేస్తేనే టీమిండియా ఈ మ్యాచ్‌తో పాటు సిరీస్‌లో పుంజుకోగలదన్నాడు. 'ఈ సిరీస్ గమనాన్ని మూడో రోజు ఆట నిర్దేశించనుంది. మూడో రోజు ఆటలో ఇంగ్లండ్ మెరుగైన ప్రదర్శన చేస్తే ఈ మ్యాచ్ గెలవడంతో పాటు సిరీస్‌ను కైవసం చేసుకుంటుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా పుంజుకోవాలంటే టీమిండియా తమ మైండ్‌సెట్‌ను మార్చుకోవాలి. శుభ్‌మన్ గిల్ విరాట్ కోహ్లీ మైండ్ సెట్‌తో రావాలి. మూడో రోజును ఆటను గెలవాలనే కసితో ఆడాలి. మూడో రోజు ఆటలో భారత్ గెలిస్తే.. ఈ మ్యాచ్ సజీవంగా ఉంటుంది. ఈ మ్యాచ్ గెలిచే అవకాశాలు కూడా ఉంటాయి. అలా కాకుండా మూడో రోజు చేతులెత్తేస్తే మాత్రం మ్యాచ్‌తో పాటు సిరీస్ కూడా చేజారుతుంది.'అని మైఖేల్ వాన్ హెచ్చరించాడు.ఇక రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ 46 ఓవర్లలో 2 వికెట్లకు 225 పరుగులు చేసింది. ఓపెనర్లు బెన్ డకెట్(100 బంతుల్లో 13 ఫోర్లతో 94), జాక్ క్రాలీ (113 బంతుల్లో 13 ఫోర్లు, సిక్స్‌తో 84) తృటిలో శతకాలు చేజార్చుకున్నారు. క్రీజులో ఓలిపోప్(16 బ్యాటింగ్)తో పాటు జోరూట్(0 బ్యాటింగ్) ఉన్నాడు. భారత బౌలర్లలో అరంగేట్ర పేసర్ అన్షుల్ కంబోజ్, రవీంద్ర జడేజా చెరో వికెట్ తీసారు.

# 15 ఫోర్లు, 7 సిక్సర్లతో ఏబీ డివిలియర్స్ ఊచకోత

దక్షిణాఫ్రికా ఆటగాడు ఏబీ డివిలియర్స్ 2025 వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో దుమ్మురేపుతున్నాడు. ఇంగ్లాండ్ ఛాంపియన్స్‌తో జరిగిన 8వ మ్యాచ్‌లో, డివిలియర్స్ తన తుఫాను బ్యాటింగ్‌తో బౌలర్లను ఆశ్చర్యపరిచాడు. దక్షిణాఫ్రికా ఛాంపియన్స్ తరపున డివిలియర్స్ కేవలం 41 బంతుల్లోనే సెంచరీ చేసి జట్టుకు సులభమైన విజయాన్ని అందించాడు. టోర్నమెంట్‌లో దక్షిణాఫ్రికాకు ఇది వరుసగా రెండో విజయం. ఈ మ్యాచ్‌లో ఏబీ డివిలియర్స్ 51 బంతుల్లో 116 పరుగులతో అజేయంగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో 15 ఫోర్లు, 7 సిక్సర్లు కూడా ఉన్నాయి. ఈ విధంగా, దక్షిణాఫ్రికా ఒక్క వికెట్ కూడా కోల్పోకుండా మ్యాచ్‌ను గెలుచుకుంది.



# హల్క్ హొగన్ మరణం

## గుండెపోటుతో చికిత్స పొందుతూ మృతి

ఆగ్నేయాసియాతోపాటు ప్రపంచవ్యాప్తంగా రెజ్లింగ్ అభిమానులకు బిగ్ షాక్. ప్రొఫెషనల్ రెజ్లింగ్‌లో కొత్త చరిత్ర సృష్టించిన లెజెండరీ రెజ్లర్ హల్క్ హొగన్ 71 ఏళ్ల వయసులో మరణించారు. ఫ్లోరిడా, క్లియర్‌వాటర్‌లోని తన నివాసంలో గుండెపోటు (కార్డియాక్ అరెస్ట్) రావడంతో ఆయనను వెంటనే ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూనే ఆయన మ-రణించినట్టు అంతర్జాతీయ మీడియాలో చెబుతోంది. ఈ ఘటన రెజ్లింగ్ ప్రపంచాన్ని విషాదంలో ముంచెత్తింది. ఆయన అభిమానులను షాక్‌కి గురయ్యారు. హల్క్ హొగన్ గత కొన్ని నెలలుగా ఆరోగ్య సమస్యలతో పోరాడుతున్నారని వార్తలు వచ్చాయి. మే 2025లో ఆయన గొంతు, మెడకు సంబంధించిన శస్త్రచికిత్స (ఫోర్-లెవల్ ఎంటీరియర్ సెర్వికల్ డిస్కెక్టమీ అండ్ ఫ్యూషన్) చేయించుకున్నారు. ఈ శస్త్రచికిత్స ఆయన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపింది. అయినప్పటికీ ఆయన కోలుకుంటున్నారని కుటుంబం ప్రకటించింది. ఇటీవల ఆయన కోమాలో ఉన్నారని రుమర్లు వచ్చినప్పటికీ, ఆయన భార్య స్కై డైలీ ఈ ఆరోపణలను ఖండించారు. ఆమె ఇన్‌స్టాగ్రామ్ ద్వారా "ఆయన కోమాలో లేరు, ఆయన గుండె చాలా స్ట్రాంగ్‌గా ఉంది. కోలుకుంటున్నారు" అని ప్రకటించారు. ఇంతలో ఆయన మ-రణించారనే వార్త అభిమానుల్లో నిరాశను కలిగించింది. హల్క్ హొగన్ అసలు పేరు టెర్రీ యూజీన్ బోలియాగా .1953 ఆగస్టు 11న అమెరికా జార్జియా రాష్ట్రంలోని ఆగస్టాలో జన్మించారు. రెజ్లింగ్ రంగంలోకి అడుగుపెట్టిన తర్వాత ఆయన "హల్క్ హొగన్" అనే పేరుతో ప్రసిద్ధి చెందారు. 1970ల నాటికి ఆయన రెజ్లింగ్‌లో తన ప్రత్యేక శైలితో ఆకట్టుకున్నారు. 1980లలో ఆయన "హల్కమేనియా" అనే ఉత్సాహభరితమైన స్టోరీని క్రియే చేశారు. రెజ్లింగ్‌ను ప్రపంచవ్యాప్త క్రీడగా మార్చారు. ఆయన ఎరుపు, పసుపు రంగుల డ్రెస్‌లు, హ్యాండిల్‌బార్ ముస్తాచ్,అనే ప్రసిద్ధ డైలాగ్‌తో అభిమానులను మంత్రముగ్ధులను చేశారు.హల్క్ హొగన్ రెజ్లింగ్ రంగంలో అనేక రికార్డులను సృష్టించారు. హల్క్



హొగన్ ఏడు సార్లు ఛాంపియన్‌షిప్ గెలిచారు. మొదటి తొమ్మిది రెజ్ల్‌మేనియా ఈవెంట్‌లలో ఎనిమిదిసార్లు ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ఆయన ఆండ్రే ది జెయింట్, రాండీ సేవేజ్, ది రాక్ వంటి లెజెండ్‌లతో పోరాడిన విషయం రెజ్లింగ్ చరిత్రలో ప్రత్యేకమైనది. 1996లో ఆయన తన "హాలీవుడ్ హల్క్ హొగన్" పేరుతో న్యూ వరల్డ్ ఆర్డర్‌ఫ్యాక్షన్‌ను స్థాపించి, తన కెరియర్‌లో కొత్త అధ్యాయం ప్రవేశపెట్టారు. ఈ మార్పు రెజ్లింగ్ రంగంలో భారీ మలుపు తిప్పింది. రెజ్లింగ్ బయోండ్: సినిమాలు మరియు టీవీరెజ్లింగ్‌తోపాటు హల్క్ హొగన్ హాలీవుడ్‌లోనూ తన గుర్తింపు సాధించారు. 1982లో వచ్చిన "రాకీ %×××%" సినిమాలో థండర్‌లిప్స్ పాత్రలో నటించి ప్రేక్షకులను ఆకర్షించారు. "నో హోల్డ్స్ బార్డ్", "సబర్బన్ కమాండో", "మిస్టర్ నానీ" వంటి సినిమాల్లో నటించిన ఆయన, తన రెజ్లింగ్ బలాన్ని సినిమాల్లోనూ ప్రదర్శించారు. "హొగన్ నోస్ బెస్ట్" అనే రియాలిటీ టీవీ షోలో తన కుటుంబంతో కలిసి పాల్గొనడం ద్వారా ఆయన ప్రజల మదిలో మరింత స్థిరపడ్డారు. ఈ షో 2005 నుంచి 2007 వరకు ప్రసారం అయ్యింది. హల్క్ హొగన్ తన రెజ్లింగ్ కెరియర్‌లో అనేక విధాలుగా గాయపడ్డారు. ఇవి ఆయన ఆరోగ్యంపై ఎక్కువ ఒత్తిడి తీసుకొచ్చాయి. గత దశాబ్దంలో ఆయన 25 శస్త్రచికిత్సలు చేయించుకున్నారని ఆయన ఒకసారి వెల్లడించారు. అయినా తన ఆరోగ్య సమస్యలను అధిగమించి రెజ్లింగ్ రంగంలో తిరిగి ప్రవేశించేందుకు ప్రయత్నించారు. 2025లో రియల్ అమెరికన్ ఫ్రీస్టైల్ రెజ్లింగ్ అనే కొత్త వెంచర్‌ను ప్రారంభించి, దాని కమిషనర్‌గా నియమితులయ్యారు. ఈ క్రీడను ప్రపంచవ్యాప్తంగా విస్తరించేందుకు ఆయన ఆసక్తి చూపించారు. హల్క్ హొగన్ మరణించిన రోజున ఉదయం, ఫ్లోరిడాలోని నివాసానికి అత్యవసర సేవల విభాగాలు చేరుకున్నాయి. గుండెపోటు రావడంతో ఆయనను స్ట్రెచర్‌పై ఆస్పత్రికి తరలించగా, అక్కడ ఆయన మరణించినట్టు నిర్ధారణ అయ్యింది.

# విశ్వంభర షూటింగ్ బిజీలో చిరంజీవి



అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'విశ్వంభర' సినిమా షూటింగ్ శరవేగంగా పూర్తి కావస్తోంది. ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. సోషియో-ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ మూవీ నుంచి తాజాగా అప్‌డేట్‌ను పంచుకున్నాడు దర్శకుడు వశిష్ఠ. ఈ మూవీ చివరి షెడ్యూల్ షూటింగ్ తాజాగా స్టార్ట్ అయినట్లు- మెగాస్టార్ చిరంజీవి సెట్స్‌లో జాయిన్ అయినట్లు- ప్రకటించాడు. ఈ సందర్భంగా సెట్స్‌లో ఉన్న చిరు ఫొటోను పంచుకున్నాడు. అయితే లాస్ట్ షెడ్యూల్‌లో పాటను చిత్రీకరించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో ఓ రీమిక్స్ సాంగ్ ఉండబోతోందని ప్రచారం జరుగుతోంది. చిరంజీవి నటించిన సూపర్ హిట్ సినిమాలోని ఏదైన ఒక పాటను 'విశ్వంభర' సినిమాలో రీమిక్స్ చేయబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ వార్తల్లో ఎంతవరకు నిజముందో తెలియదు కానీ సోషల్ మీడియాలో దీనిపై పెద్ద చర్చ జరుగుతోంది. బాలీవుడ్ నటి మౌని రాయ్ ఈ స్పెషల్ సాంగ్ లో చిరంజీవితో కలిసి స్టెప్పులు వేయనున్నారని కూడా సమాచారం. 'విశ్వంభర' సినిమాకు ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

# తాండవం షూటింగ్‌లో బాలకృష్ణ

చిత్రసీమలో కొన్ని కలయికలు ఎంతో ప్రత్యేకం. వాళ్లు మళ్లీ జట్టు కట్టారంటే చాలు... అంచనాలు ఆకాశాన్ని తాకుతాయి. అభిమానులు ఆత్రుతగా ఎదురు చూస్తారు. నందమూరి బాలకృష్ణ - బోయపాటి శ్రీను కలయిక అలాంటిదే! వరుసగా మూడు సినిమాలతో సంచలన విజయాల్ని సొంతం చేసుకున్నారు ఈ ఇద్దరూ. నాలుగో చిత్రం కోసం మరోసారి జట్టు- కట్టారు. ఆ చిత్రం విజయవంతమైన 'అఖండ'కి కొనసాగింపుగా 'అఖండ 2: తాండవం' పేరుతో రూపొందుతోంది. 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపీ ఆచంట సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఎం.తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. ఇందులో బాలకృష్ణ సరసన సంయుక్తా మేనన్ నటిస్తున్నారు. ఆది పినిశెట్టి ముఖ్య భూమిక పోషిస్తున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని మారేడుమిల్లి అడవుల్లో చిత్రీకరణ సాగుతోంది. వారం రోజులపాటు- సాగే ఈ షెడ్యూల్‌లో బాలకృష్ణపై కొన్ని కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నట్టు- సినీ వర్గాలు తెలిపాయి. దసరా సందర్భంగా సెప్టెంబరు 25న ప్రేక్షకుల ముందుకొస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, ఛాయాగ్రహణం: సి.రాంప్రసాద్, సంతోశ్ డిటాకే, కళ: ఎ.ఎస్.ప్రకాశ్, కూర్పు: తమ్మిరాజు.



## వర్క్ లైఫ్ బ్యాలెన్స్ పై మిల్కీ బ్యూటీ సెన్సేషనల్ కామెంట్స్



ఫిల్మ్ ఇండస్ట్రీలో వర్క్ లైఫ్ బ్యాలెన్స్ పై తీవ్ర చర్చలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఎంతోమంది ఈ విషయంపై మాట్లాడి తమ తమ అభిప్రాయాలను వెల్లడించగా ఇప్పుడు మిల్కీ బ్యూటీ తమన్నా లాంగ్ వర్కింగ్ అవర్స్ మరియు హెల్తీ షెడ్యూళ్ల అవసరం గురించి మాట్లాడారు. రీసెంట్ గా జరిగిన ఇండియన్ కౌచర్ వీక్ సందర్భంగా తమన్నా ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంలో తమన్నా మాట్లాడుతూ తన వ్యక్తిగత అభిప్రాయాలను చాలా నిజాయితీగా వెల్లడించారు. వర్క్ లైఫ్ బ్యాలెన్స్ ను తాను నమ్మనని, మనలో ఉండే ఇన్నర్ బ్యాలెన్స్ ను మాత్రమే తాను నమ్ముతానని తమన్నా ఈ సందర్భంగా పేర్కొన్నారు. అసలు వర్క్ లైఫ్ బ్యాలెన్స్ అనేది అబద్ధమనేది తన అభిప్రాయమని, మనం బ్యాలెన్స్ గా ఉంటే ఆ తర్వాత వర్క్, లైఫ్ బ్యాలెన్స్‌గా ఉ ంటాయని తమన్నా అన్నారు. దీపికా పదుకొణె స్పిరిట్ సినిమా నుంచి తప్పుకోవడానికి చెప్పిన ప్రధాన కారణం వర్క్ లైఫ్ బ్యాలెన్స్ అన్న విషయం తెలిసిందే. డైరెక్టర్ సందీప్ రెడ్డి దీపికాను 8 గంటలు వర్క్ చేయమని అడగ్గా దాన్ని ఆమె రిజెక్ట్ చేయడంతో ఫిల్మ్ ఇండస్ట్రీలో వర్కింగ్ అవర్స్ అనేది హాట్ టాపిక్ గా మారింది. ఇలాంటి టైమ్ లో తమన్నా ఈ వ్యాఖ్యలు చేయడంతో అవి నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇదిలా ఉంటే ఇండియా కౌచర్ వీక్ లో తమన్నా రాహుల్ మిశ్రా లేటెస్ట్ కలెక్షన్లలో రెండు రకాల కస్మ్ కోచర్ దుస్తుల్లో కనిపించి అందరి దృష్టిని ఆకర్షించారు. అందులో భాగంగా ముందుగా శరీరానికి అతుక్కుని పోయే డిజైనర్ వేర్ లో సింపుల్ మేకప్ తో తడి జుట్టుతో కనిపించగా, ఆ తర్వాత ఓ ఫ్లోరల్ లెహంగాలో మరింత అందంగా కనిపించారు. ఈ దుస్తుల్లో తమన్నా మునుపటి కంటే అందంగా ఉందని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.



## లక్ కోసం ఎదురు చూస్తున్న కృతిశెట్టి

తొలి సినిమాతోనే పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ముద్దుగుమ్మ కృతి శెట్టికి అదృష్టం ఎక్కువ కాలం నిలవలేదు. శ్యామ్ సింగ రాయ్, బంగార్రాజు వంటి సినిమాల్లో కృతి ఓకే అనిపించుకున్నా.. ఆ తర్వాత వరుసగా చేసిన సినిమాలు మాత్రం ఆమెను స్ఆర్‌గా నిలబెట్టలేక పోయాయి. ప్రేక్షకులు పెద్దగా కనెక్ట్ కాకపోవడంతో ఆమెపై ఆసక్తి తగ్గిపోయింది. చివరగా.. 'మనమే' చిత్రతో కూడా నిలవలేకపోయింది. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గడంతో తమిళ సినిమాల వైపు దృష్టి పెట్టిన కృతి. ప్రస్తుతం అక్కడ ఎల్.ఐ.కె, జినీ సినిమాలు చేస్తుంది. ఈ రెండు సినిమాల పై ఆమె చాలా హోప్స్ పెట్టుకుంది. టాలీవుడ్‌లో మళ్లీ తన మార్క్ చూపించాలంటే, ఈ సినిమాల సక్సెస్ చాలా ఇంపార్టెరట్. ప్రస్తుతం టాలీవుడ్ డైరెక్టర్లు న్యూ ఫేస్‌లను ఎక్కువగా ఇంపార్టేన్స్ ఇస్తున్న సమయంలో, కృతిశెట్టి మళ్లీ గట్టిగా రీ ఎంట్రీ- ఇవ్వాలంటే, కంటెంట్ బేస్డ్ సినిమా లేదా.. పవర్‌ఫుల్ పాత్రతో రీబౌండ్ కావాల్సిందే. తమిళ సినిమాల్లోని ఆమె పనితీరు బాగుంటే, టాలీవుడ్‌కి తిరిగి రావడం పెద్ద విషయమేమీ కాదు.అంటే కోలీవుడ్‌లో ఆమె చేసిన ఈ కొత్త ప్రయత్నం ఆమె ఫేట్‌ని మళ్లీ ఎత్తుకు తీసుకెళ్తుందా లేదా అన్నది. అందుకే ఇంతకు ముందు గ్లామర్ షో విషయంలో రిజర్వ్డ్‌గా ఉండే కృతి.. ఇప్పుడు మాత్రం ఫుల్ రెచ్చిపోయి ఫోటోషూట్‌లలో కొత్త లుక్‌లతో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. సినిమాల ఛాన్సులు తగ్గినా, అభిమానుల్లోనూ, ట్రెండ్‌లోనూ తన ప్రెజెన్స్‌ని కొనసాగించేందుకు ఆమె ప్రయత్నం చేస్తోంది.



# వార్ -2 ట్రైలర్ విడుదల


## అదరగొట్టిన ఎన్టీఆర్, హృతిక్

జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కాంబోలో వస్తున్న మల్టీస్టారర్ వార్-2 ట్రెండింగ్ లోకి వచ్చేసింది. ఆగస్టు 14న రిలీజ్ కాబోతున్న ఈ సినిమా ట్రైలర్ ను తాజాగా రిలీజ్ చేశారు. ఇందులో ఎన్టీఆర్, హృతిక్ రోషన్ పాత్రలకు సమాన న్యాయం దక్కినట్టు- కనిపిస్తోంది. ఇందులో ఎన్టీఆర్ ను హృతిక్ రోషన్ పాత్రకు సమానంగా యాక్షన్ సీన్లు ఇచ్చేశారు. ఎవరిని ఎక్కువ చేయకుండా.. ఎవరినీ తక్కువ చేయకుండా ఇందులో ఇద్దరినీ సమానంగా చూపించిన విధానినికి ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఆ మధ్య ఎన్టీఆర్ బర్త్ డే గిఫ్ట్ గా వచ్చిన టీజర్ పై ఎన్టీఆర్ ఫ్యాన్స్ తీవ్రంగా హర్ట్ అయ్యారు. ఈ టీ-జర్ పై ట్రోల్స్ స్టార్ట్ చేశారు. ఎన్టీఆర్ ను కావాలనే తక్కువ చేసి చూపించారంటూ నానా రచ్చ చేశారు. అయాన్ ముఖర్జీ, హృతిక్ రోషన్, యష్ రాజ్ ఫిలిమ్స్ ను సోషల్ మీడియాలో ఏకి పారేశారు. దాంతో మూవీ టీజర్ కు ఎన్టీఆర్ టీజర్లకు వచ్చేంత ఆదరణ రాలేదు. ఆ ఎఫెక్ట్ -ట్రైలర్ లో స్పష్టంగా కనిపిస్తోంది. ఎన్టీఆర్ ను ఏ మాత్రం తక్కువ చేయకుండా ట్రైలర్ లో చూపించారు. ఒక రకంగా చెప్పాలంటే హృతిక్ రోషన్ పాత్ర కంటే ఎన్టీఆర్ పాత్రకు ఎక్కువ స్పేస్ ఇచ్చారు. ఇది ఆయన ఫ్యాన్స్ ను సంతృప్తి పరుస్తోంది. ఇప్పటి వరకు ఎన్టీఆర్ ఇలాంటి పాత్రలో కనిపించలేదు. ఇందులో ఆయన లుక్స్, యాక్షన్ లో ఆయన స్క్రీన్ ప్రజెన్స్ ఆకట్టు-కుంటు-న్నాయి. ఇది చూసిన ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఇందులో ఇద్దరూ సోల్జర్స్ అని.. ఇది వార్ అంటూ అశుతోష్ రానా చెప్పిన డైలాగ్ ను బట్టి ఇద్దరి పాత్రలు సమానంగానే ఉ ంటాయనే హింట్ అయితే ఇచ్చారు. మొత్తానికి ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఎఫెక్ట్ మూవీ -ట్రైలర్ పై బాగానే కనిపిస్తోంది. ఇదే ఇంపార్టెన్స్ థియేటర్లలో కనిపిస్తే ఎన్టీఆర్ ఫ్యాన్స్ కు అంతకు మించి ఇంకేం కావాలి అంటున్నారు ట్రేడ్ పండితులు. ఈ మూవీ ఆగస్టు 14న రజినీకాంత్ కూలీ సినిమాతో పోటీ- పడుతోంది.

# పవన్ అభిమానుల అత్యుత్సాహం

## లండన్‌లో హరిహర వీరమల్ల నిలిపివేత

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన 'హరిహర వీర మల్లు' చిత్రం లండన్‌లోని ఓ థియేటర్‌లో ప్రదర్శితమవుతుండగా అనూహ్య ఘటన చోటు- చేసుకుంది. సినిమా స్క్రీనింగ్ సమయంలో కొందరు అభిమానులు కాన్ఫెట్టి (రంగు కాగితాలు) చల్లడంతో, థియేటర్ సిబ్బంది వెంటనే స్క్రీనింగ్‌ను నిలిపివేశారు. గురువారం ఈ సినిమా విడుదల కాగా.. యూకేలోని ఓ సింగిల్ స్క్రీన్ థియేటర్‌లో 'హరి హర వీర మల్లు' సినిమాను ప్రదర్శిస్తున్నారు. అయితే ఈ సినిమాను చూడటానికి వెళ్లిన అభిమానులు తమ హీరోపై అభిమానాన్ని చాటుకునేందుకు థియేటర్ లోపల కాన్ఫెట్టి చల్లడం మొదలుపెట్టారు. ఇండియాలో తమ హీరోలకు ఇలాంటివి చల్లడం మనకు కనిపిస్తునే ఉంటాయి. అయితే విదేశాల్లోని థియేటర్లలో ఇలాంటి వాటికి అనుమతిలేదు. ఒకవేళ ఇలా పేపర్లు చింపి వేయాలి అనుకుంటే ముందుగానే థియేటర్ యాజమాన్యం వద్ద అనుమతిని తీసుకోవాలి. అయితే పవన్‌పై అభిమానం చూపేందుకు కాన్ఫెట్టిని చల్లిన అభిమానులపై థియేటర్ సిబ్బంది సీరియస్ అయ్యింది. దీంతో వెంటనే స్పందించి సినిమా ప్రదర్శనను నిలిపివేశారు. కాన్ఫెట్టి చల్లిన అభిమానులను థియేటర్ నుండి బయటకు వెళ్లిపోవాలని, ఇలాంటి చర్యలు ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# నటన నుంచి రిటైర్ అయ్యాక డ్రైవర్‌గా మారుతా

## నటుడు ఫహాద్ ఫాజిల్ ఆసక్తికర విషయం వెల్లడి

నటుడిగా రిటైర్ అయ్యాక బార్సిలోనాలో ఊబర్ డ్రైవర్‌గా బతికేస్తానని నటుడు ఫాజిల్ అన్నారు. వైవిధ్యమైన సినిమాల్లో నటిస్తూ భాషతో సంబంధం లేకుండా అందరినీ ఆకట్టుకుంటున్నారు నటుడు ఫహాద్ ఫాజిల్ . తాజాగావడివేలుతో కలిసి 'మారీశన్' అంటూ కామెడీ థ్రిల్లర్ మూవీతో ప్రేక్షకుల ముందుకువచ్చారు. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. భవిష్యత్తులో సినిమాలకు విరామం ప్రకటించిన తర్వాత తాను క్యాబ్ డ్రైవర్ అవుతానని చెప్పారు. బార్సిలోనాలో క్యాబ్ నడుపుతానని అది తనకెంతో ఇష్టమైన పని అని పేర్కొన్నారు. మేము కొన్ని నెలల క్రితం కూడా బార్సిలోనా వెళ్లాం. నాకెంతో ఇష్టమైన ప్రదేశమది. ప్రేక్షకులు నన్ను తెరపై చూసి 'ఇక చాల్లే చూడలేకపోతున్నాం..' అనుకున్న రోజు అక్కడికి వెళ్లి స్థిరపడతాను. ప్రజలను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తీసుకువెళ్తా. నేను సరదాగా చెప్పడం లేదు. జనాలను వారి గమ్యస్థానాలకు తీసుకువెళ్లడం కంటే మంచి విషయం ఏముంటుంది. అది నా దృష్టిలో చాలా గొప్ప పని. డ్రైవింగ్ అంటే నాకెంతో ఇష్టం. అది నాకు ఎప్పుడూ బోర్ కొట్టదు. అందుకే రిటైర్ అయిన తర్వాత స్పెయిన్‌లోని బార్సిలోనా వెళ్లి అక్కడ ఉబర్ డ్రైవర్‌గా వర్క్ చేస్తానని చెప్పారు. గతంలోనూ ఫహాద్ ఇదే విషయాన్ని చెప్పారు. సినిమాలు కాకుండా మీకు ఏ పని అంటే ఇష్టమని అడిగితే.. 'ఉబర్ డ్రైవర్‌గా ఉండడం కంటే నాకు ఆనందాన్నిచ్చే పని మరొకటి ఉండదు. ఈ విషయాన్ని తన భార్య నజ్రియాకు కూడా చెప్పినట్లు- తెలిపారు. ఆమె కూడా ఓకే అన్నదని వివరించారు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463